ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275


# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 20-01- 2024 | సంపుటి: 14 , సంచిక: 288, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## మూసీ ప్రక్షాళనపై సీఎం రేవంత్

# స్పెషల్ ఫోకస్..

**-లండన్ లోని థేమ్స్ నది పరిశీలన**
**-నిర్వహణపై అక్కడి అధికారులతో భేటీ**
**-3 గంటలపాలు అధికారులతో చర్చలు**



హైదరాబాద్, జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): మూసీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగనుంది. లండన్ లోని థేమ్స్ నదిని తలపించేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు ఇవాళ థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో లండన్ లో ఆయన సమావేశమయ్యారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో థేమ్స్ నది పరిరక్షణ, అభివృద్ధిలో ఏర్పడ్డ హార్డిల్స్ పై అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిపై హైదరాబాదు నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానా పూల్ అత్యంత పురాతనమైనది. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశస్తుడైన ఇబ్రహీం కుతుబ్ షా 1578 లో నిర్మించాడు. ఈ వంతెన ఇప్పటికీ వాడుకలో ఉంది.

తరువాయి 2వ పేజీలో...



## సీతారామ ప్రాజెక్టులో

# భారీ కుంభకోణం

### : మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందన్నారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జనవరి 19వ తేదీ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి పారుదల ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు భట్టీ విక్రమార్క, పొగులేటీ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణానికి పాల్పడినట్లు చెప్పారు. స్వతంత్ర భారతంలో ఇంత పెద్ద తప్పిదం ఎప్పుడూ జరగలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ఖర్చు భారీగా పెంచారని తెలిపారు. 2014 లో మరో 14వందల కోట్లు ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజెక్టు పదేళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. 7వేల ఐదు వందల కోట్ల రూపాయలు అదనంగా కర్చు చేశారని తెలిపారు. 3లక్షలకు పైగా ఆయకట్టుకు నీళ్ళు అప్పుడే వచ్చేదని...కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు మొత్తం 18వేల కోట్లకు అంచనా వ్యయాన్ని పెంచారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే నీళ్ల కోసమని.. కానీ, గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా.. అక్కరకు రానీ కాళేశ్వరాన్ని కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టుపేరు చెప్పి రూ. 18 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారని.. కొత్త ఆయకట్టు కింద ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. సీతమ్మ బ్యారేజీకి నీటిని అందించేందుకు రూ. 3వేలకు కోట్లకు పైగా ప్రాజెక్టు ఖర్చు అంచనా వేశారని... కానీ ఖర్చు చేసింది మాత్రం రూ. 4వేల కోట్లే అని తెలిపారు . రీడిజైన్ పేరుతో ఒక్క ఎకరానికి నీరు అందివ్వలేదన్నారు. మొదటి మూడు సంవత్సరాల్లో సంవత్సరానికి 500 కోట్లు ఖర్చు చేస్తే వేల ఎకరాలకు నీరు వచ్చేదని..కానీ కేసీఆర్ ప్రభుత్వం అలా చేయలదని మంత్రి భట్టి చెప్పారు.

# సమాజంలో పత్రికల పాత్ర కీలకం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రజాకలం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజంలో పత్రిక పాత్ర చాలా కీలకమని పాత్రికేయులు సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ప్రచురించడానికి కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో ప్రముఖ తెలుగు దినపత్రిక ప్రజాకలం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్,డీఆర్డీఓ శ్రీధర్,జడ్పీ సీఈఓ శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్ గాదె మాధవి,ప్రజాకలం దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోటర్ వీరమల్ల విద్యాసాగర్ రావు,పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జిలకర రమేష్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విలువలతో కూడిన వార్తలను ప్రచురించడం ద్వారా పత్రికలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.

అదే విదంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజాకలం యాజమాన్యానికి, జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్ర మంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కోశాధికారి బెజ్జంకి నరేష్,కార్యవర్గ సభ్యులు కలవేణ రాజేందర్,కుమ్మరి ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతలపై విమర్శలు వద్దు

### : ప్రభుత్వానికి బండి సంజయ్ వినతి



కరీంనగర్: ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర పున:ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ఆరోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. ఇవాళ హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం సంజయ్ చీపురు, పార బట్టి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు దేవాలయాలను శుద్ధి చేస్తున్నామన్నారు. అన్నివర్గాల ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని చెప్పారు. రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. అయోధ్య అక్షింతలు రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా "అక్షింతల్లో రేషన్ బియ్యం, బాసుమతి బియ్యం, జై శ్రీరాం బియ్యం అనే రకాలు ఉండవు. పవిత్రమైన దేవుడి అక్షితలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు వక్రీకరించడం తగదు. కాంగ్రెస్ నేతలు కోరితే బాసుమతి బియ్యాన్ని పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం"అని పేర్కొన్నారు.

# భక్తుల కొంగు బంగారం

# శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మదేవి

**- గ్రేటర్ హైద్రాబాద్లోనే రెండో అతిపెద్ద జాతర**
**-తొమ్మిది రోజుల పాటు నిర్వహణ ఉంటుంది**
**-19 నుండి 27వ తేది వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు**
**-ఆదివారం ఉరేగింపుతో జాతర**

**ప్రజాకలం ప్రత్యేకం**



కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి గాజులరామారం చిత్తారమ్మదేవి భక్తుల కొలిచే కొంగు బంగారంగా వెలిసింది. భక్తులు కోరిన కోరికలు తీర్చే చల్లాని తల్లీగా ప్రత్యేకంగా పూజలందుకుంటుంది. అమ్మ ఆశీస్సులుంటే అనుకున్న పనులు జరుగుతాయని ఇక్కడి ప్రజల గట్టి నమ్మకం. జనవరి మూడో ఆదివారం అమ్మవారి జాతర జరగనుంది. ఇందు కోసం ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**యువజనులు చేయి..చేయి కలపి**

గతంలో ఈప్రాంతం అంతా చెట్లు, పొదలు, రాళ్లతో కూడిన ఆకారంతో ఉండేది. అటవీ ప్రాంతం నుండి గ్రామస్తులు వచ్చి చదును చేసి వన భోజనాలు చేసేవారు. గ్రామంలో యువకులు హనుమాన్ యూత్ ఏర్పాడి ఆలయ అభివృద్ధికి చేయి చేయి కలిపారు. దాతలు తొచినంత విరాళాలతో చిత్తారమ్మ ఆలయ పునఃనిర్మాణం చేపట్టారు. అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. హనుమాన్ యువజన సంఘమే నేటి వరకు ఆలయ కమిటిగా కొనసాగడం అభినందనీయం. కమిటీ చైర్మన్ గా నాటి నుండి నేటి వరకు కూన అంతయ్యగౌడ్ ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బాలరాజుల సారథ్యంలో నేడు లక్షలాది భక్తులకు చిత్తారమ్మదేవిని ఇలవేల్పుగా అవతరించిందనడంలో అతిశయోక్తి లేదు.

**అమ్మవారి జాతరలు ప్రారంభం...**

నాటి యువజనులు గుడిని అభివృద్ధి పరచడంతో పాటు ప్రతి ఏటా ఉత్సవాలు చేయడం ప్రారంభమైంది. మొదట 1977 జనవరి మాసంలో చిన్నగుడిలో ఉత్సవాలు ప్రారంభించిన్నట్లు నిర్వహకులు తెలిపారు. అప్పటి నుండి కార్యరూపం దాల్చిన ఉత్సవాలు ప్రతి సంవత్సరం దినదిన అభివృద్ధి చెందుతూ వచ్చింది. ప్రారంభం దశలో ఒక రోజు పండగ చేసే వారు పెరుగుతున్న భక్తులు, ప్రజాదరణతో ప్రస్తుతం తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహణ సాగుతుంది. జనవరి మూడో ఆదివారం అమ్మవారి జాతర చేయడం అనవాయితీగా వస్తుంది. గుడి స్థలాన్ని స్థానిక ఊరు పెద్ద దానం చేయడం విశేషం.

**గ్రేటర్ హైద్రాబాద్లోనే రెండో అతిపెద్ద జాతర**

జాతరకు హైద్రాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలే కాక తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఆశేష భక్తజనం జాతరకు పోటెత్తుతారు. జాతర జరిగిన తొమ్మిది రోజల్లో దాదాపు లక్షలకు పైగా భక్తులు రావడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలపారు. స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకనంద, మరియు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ల నేతృత్వంలో ఆలయం దిన దిన అభివృద్ధి చెందుతుంది. జాతరకు షాపూర్నగర్లోని గాజులరామారం చౌరస్తా నుండి గుడి వరకు రోడ్లు, కటౌట్లు, అందంగా తీర్చి దిద్దుతారు. సుమారు మూడు కిలో మీటర్ల మేరకు భక్తజనంతో రహదారి అంత పోటెత్తుతుంది. జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, నూరారం పోలీసులు భద్రతా ఏర్పాట్లు, జిహెచ్ఎంసి వారు పరిశుభ్రతగా, తాగునీరు, వసతి ఏర్పాటు, జిల్లా వైద్యాధికారులు వైద్యసేవలు, విద్యుత్తు, ఇంజనీరింగ్ అధికారులు సేవలు అందిస్తారు.

**జాతరలో ప్రత్యేక కార్యక్రమాలు....**

జాతర రోజుకొక్క కార్యక్రమం ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తారు. జాతర ముందు మూడు రోజులు నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ప్రధాన జాతర రోజు ఒడి బియ్యం, భోనాలు, ఫలహారం బండ్లు, గాజులరామారం నుండి పెద్ద ఎత్తున రథం ఊరేగింపు జరుగుతుంది. ఆదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, బుర్రకథ, భాగవతం, నృత్యాకారులతో పాటలు పాడడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరుసటి రోజు గావు, రంగం, భవిష్యవాణి, అమ్మవారి చీరల వేలం పాట నిర్వహిస్తారు. భక్తులు ఇచ్చిన ఒడి బియ్యంతో అనంతరం అన్నదానం చేయడంతో జాతర ముగుస్తుంది.

జిల్లా కేంద్రంలో రామాలయం

# టెంపుల్ లో శుద్ధి కార్యక్రమం



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్ / జనవరి 19/ ప్రజా కలం న్యూస్: శుక్రవారం వనపర్తి కేంద్రంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో అయినా శ్రీ రామాలయం టెంపుల్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అయోధ్య రాముని ప్రతిష్ట రోజురోజు దగ్గర పడుతుంది భారతదేశ ప్రజల కల సహకారం అవుతుందని నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చినారు అన్ని ఆలయాల శుద్ధి కార్యక్రమం భాగంలో భారతదేశ చిరకాల కాంక్ష రాముని అయోధ్య 22వ తారీఖు నాడు 12 గంటల ఐదు నిమిషాలకు ప్రతిష్ట జరుగుతుంది కాబట్టి అన్ని ఆలయాలను శుద్ధి చేయవలసిందిగా దేశ నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగింది.దానిలో భాగంగా శుక్రవారం వనపర్తి రామాలయం టెంపుల్ లో శుద్ధి కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయిన మున్నూరు రవీందర్, నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అయిన డి నారాయణ, టెంపుల్ విశ్వనాథం చైర్మన్,ఆలయ కమిటీ సభ్యులైన కొండన్న, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాయన్న సాగర్, ఓంప్రకాష్,ఎద్దుల రాజు, సర్పంచ్ దేవేందర్ నాయుడు, మంగల్ పవన్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్ / జనవరి 19 /ప్రజా కలం న్యూస్ : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లా సిఐలు, డీఎస్పీ మరియు అడిషనల్ ఎస్పీ వారితో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సిఐ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూ .ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ .పి .సి , తదితర కేసులను సమీక్ష చేశారు. మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు. POCSO కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టా లని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా



పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఎన్ డి పి ఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ డీఎస్పీ శ్రీ ఆనంద రెడ్డి , వనపర్తి జిల్లా సిఐలు, తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై,డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఎస్సై , పాల్గొన్నారు...

# నర్సంపేట పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకున్న పోలీసులు

ఎస్సైలను కానిస్టేబుల్ లను హోంగార్డులను అభినందించిన డిజిపి పి రవీందర్..









జనవరి 19,నర్సంపేట: నర్సంపేట మరియు ఖానాపురం మండలంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు. వివరాలు లోకి వెళ్తే.. మదిపెద్ది వినయ్. బాదం సాయి కుమార్. గొటుకుల నవీన్. ఇద్దరిదీ ఖానాపూర్ కాగా ఒకరిది నర్సంపేట. చెందినవారు ఈ ముగ్గురు తాగుడుకు జల్సాలకు అలవాటు పడి ఈ ముగ్గురు కలిసి ప్రతిరోజు కాస్త డబ్బులకు ఇబ్బంది కలగడంతో ఎలాగైనా సరే సులువుగా డబ్బు సంపాదించాలని అనుకోని ఏదైనా దొంగతనం చేయాలని ఈ ముగ్గురు నిర్ణయించుకున్నారు ఖానాపూర్ కు చెందిన కుసుమ జగదీష్ వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడకు మొక్కల కోసం వెళ్లగా ఈ నెల 15వ తారీకు రోజున ఈ ముగ్గురు కలిసి బాదం సాయి కుమార్ కు చెందిన స్కూటీపై వెళ్లి.కుసుమ జగదీష్ వాళ్ళు ఇంటి వద్ద చలిమంట పెట్టుకొని అర్ధరాత్రి వరకు వేచి చూసి రోడ్డుమీద ఎవరు లేని సమయంలో కుసుమ జగదీష్ వాళ్ళ నానమ్మ ఇంటికి వెళ్లి ఒక ఇనుప పైపు తో ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న కొన్ని వస్తువులతో పాటు బంగారం వెండి దొంగిలించారు. జనవరి 17 రోజున అర్ధరాత్రి నర్సంపేట లోని టీచర్స్ కాలనీలో రెండు ఇండ్లకు తాళాలు వేసి ఉండడాన్ని గమనించిన ఈ ముగ్గురు కలిసి గొటుకుల నవీన్ యొక్క ద్విచక్ర వాహనంపై టీచర్స్ కాలనీ కి వెళ్లి రెండు ఇండ్లల్లో మొదట ఒక ఇంట్లోకి గోడ దూకి లోపలికి వెళ్లి ఒక ఇనుప రాడ్డుతో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాని పగలగొట్టి 3 లక్షల రూపాయలు దొంగిలించి పక్కనే ఉన్న మరో ఇంటిపై కన్ను పడడంతో ఆ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటి లోపలికి వెళ్లి ఒక వెండి పళ్లెం ఒక వెండి తాంబూలం రెండు వెండి ఏనుగులు ఒక జత వెండి పట్టీలు మరియు కొన్ని వెండి పూజ సామాగ్రిలు దొంగిలించారు మొత్తం సొమ్మును పథకం ప్రకారం వరంగల్ లో బంగారం దుకాణంలో అమ్మేసి వచ్చిన డబ్బులు సమానంగా పంచుకుందామని అనుకున్నారు జనవరి 19 తారీకు రోజున ఉదయం ముగ్గురు కలిసి దొంగిలించిన వస్తువులను రెండు ద్విచక్ర వాహనాలపై తీసుకొని వరంగల్ వెళ్తుండగా పక్క సమాచారంతో ఖానాపూర్ శివారులో పాకాల వాగు బ్రిడ్జి పై. పోలీసులు ఎస్సై బి. మాధవ్ గౌడ్.సిఐ. ఏసిపి. పి. తిరుమల్ పి.కిషన్. నర్సంపేట సీఐ. రవికుమార్. నర్సంపేట ఎస్సై. ఎస్ రవి.వారి యొక్క సిబ్బందితో కలిసి పాకాల వాగు బ్రిడ్జ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ దొంగల ముఠాను పట్టుకున్నారు...సాయంత్రం ఐదు గంటల సమయంలో నర్సంపేటలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి దొంగలను హాజరు పరిచి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని డిజిపి ఈస్ట్ జోన్ పి.రవీందర్ వెల్లడించారు అనంతరం మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలు మానుకోవాలని జీవితాలను నాశనం చేసుకోకూడదని మీకు చదువుతో మంచి భవిష్యత్తు ఉంది మంచి పాటలో ప్రయాణించాలని అన్నారు

**రివార్డులు ప్రకటించిన డిసిపి పి.రవీందర్.**

ఖానాపూర్ ఎస్సై బి మాధవ్ గౌడ్. సీఐ.ఎస్. రవికుమార్. నర్సంపేట ఎస్సై. రవిచంద్. సిహెచ్ రాజు. పి కానిస్టేబుల్ సుమన్ రవీందర్ సీతారామరాజు హోంగార్డ్ ఎర్రయ్య కే రవి. కే సునీల్ వీరికి. రివార్డ్స్ అందజేశారు దొంగలను పట్టుకోవాలని పోలీసులు సవాల్గా తీసుకొని 48 గంటల్లో దొంగలను పోలీసులు పట్టుకున్నారు ముఖ్యంగా ఖానాపూర్ ఎస్సై బి. మాధవ గౌడ్ దొంగలపై ప్రత్యేక దృష్టి పెట్టి తన సిబ్బందితో కలిసి నర్సంపేట ఏసిపి. తిరుమల్. రూరల్ సీఐ.సీఐ టౌన్ సీఐ.నర్సంపేట ఎస్సై లతో కలిసి దొంగలను పథకం ప్రకారం పట్టుకున్నారు.. ఇందుకు డిసిపి ఈస్ట్ జోన్ పి.రవీందర్ వాళ్లకు రివార్డులు ప్రకటించి అభినందించారు....

# సర్పంచులపై కేటిఆర్ ది కపట ప్రేమ



ఖమ్మం, జనవరి 19 (ప్రజాకలం న్యూస్) ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నేత పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు రాక బాధపడుతున్నారని వారికి తాను గోంతుకై పోరాడుతానని చెప్పడం హాస్యస్పదమని పెద్దమునగాల గ్రామ సర్పంచ్ విమర్శించారు. సర్పంచ్ పెండింగ్ బిల్లులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. పదేళ్ల అధికారంలో ఉండి బీఆర్ఎస్ పాలకులు సర్పంచులకు చెసింది ఎమిటని ప్రశ్నించారు. కేటిఆర్ కు నిజంగా సర్పంచుల సమస్యలపై ప్రేమ ఉంటే పది సంవత్సరాలలో అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఎందుకు ఆత్మ హత్య చేసుకుంటారని ప్రశ్నించారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నాశనం చేసిన కేటిఆర్ సర్పంచుల బాధల గూర్చి మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. సర్పంచుల సమస్యలపై పోరాటం చేస్తామని కేటిఆర్ చెప్పడం సిగ్గు చేటని అన్నారు.

## ప్రజాకలం, న్యూస్ తెలంగాణ, క్యాలెండర్‌లను ఆవిష్కరించిన వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి





వనపర్తి జిల్లా ప్రతినిధి/జనవరి 19/ ప్రజా కలం న్యూస్ : వనపర్తి జిల్లా కేంద్రం జిల్లా పోలీసు ఉన్నతాధికారి కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా న్యూస్ తెలంగాణ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. న్యూస్ తెలంగాణ వనపర్తి జిల్లా స్టాప్ రిపోర్టర్ కానమోని ఆంజనేయులు,వనపర్తి జిల్లా రిపోర్టర్, ప్రజా కలం జిల్లా ప్రతినిధి గుజ్జుల స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మీడియా ఎల్లప్పుడూ నిజం వైపు, ప్రజల వైపు ఉండాలని, సమాజంలో నాలుగో స్తంభంగా ముఖ్య పాత్ర పోషిస్తుందని మీడియాకు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు,ఈ కార్యక్రమంలో న్యూస్, తెలంగాణ వనపర్తి జిల్లా రిపోర్టర్, ప్రజా కలం జిల్లా ప్రతినిధి పాల్గొని ఈ సందర్భంగా తమ అతిథిగా భావించి ఆదిత్యాని ఇచ్చి మీడియాకు గౌరవాన్ని ఇచ్చినటువంటి వనపర్తి జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించాలి

## పిండిప్రోలు రామమూర్తి, అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా.

ఖమ్మం జనవరి 19(ప్రజా కలం న్యూస్) : ఖమ్మం జిల్లా కార్యాలయంలో బీసీ సంఘ సమావేశం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఖమ్మం జిల్లాలో రెండు ఎమ్మెల్యే టికెట్లకు ఒక బీసీ కూడా ఇవ్వలేదని అన్ని పార్టీలు ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు ఇచ్చి బీసీలకున్యాయం చేయాలని అప్పుడే సామాజిక న్యాయం జరిగినట్టు అవుతుందని తెలంగాణ కోసం కొట్లాడింది అమరులయ్యింది. జైలు పాలు అయింది బీసీలు బహు జనులు బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కినప్పుడే తెలంగాణలో సమన్యాయం అవుతుందని కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మి అధికారం కట్టబెట్టారని బీసీ డిక్లరేషన్ ప్రకటించిన విధంగా ఖమ్మం ఎంపీ టికెట్టు బీసీలకు ఇవ్వాలని అన్ని పార్టీలను కోరుచున్నాము బీసీలను ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారు తప్ప రాజకీయంగా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అవకాశాలు కల్పించడం లేదని ఖమ్మం జిల్లాలో ఒక ఎమ్మెల్యే కూడా బీసీలు లేరని అలాగే నామినేట్ పోస్టులో కూడా బీసీలకు అవకాశం కల్పించాలని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని అన్ని పార్టీలను కోరుచున్నాము ఖమ్మం జిల్లాలో ఒక



ఎమ్మెల్యే కూడా బీసీ లేరు కనుక చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగం కల్పించిన హక్కు మా వాటా మాకు దక్కాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వలేకపోయింది కాబట్టి ఎంపీగా బీసీలకు అవకాశం కల్పించాలని ప్రతిపక్షంలో ఉన్న బీ ఆర్ఎస్ బిజెపి పార్టీ అన్ని పార్టీలను బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా సంఘం తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య ఖమ్మంఉమ్మడి యువజన సంఘం అధ్యక్షుడు పోతగాని రమణ కుమార్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జంగం వేణు రాష్ట్ర కార్యదర్శి అనసూరి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు ప్రచార కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి మహేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ మధిర డివిజన్ ప్రెసిడెంట్ మొరం పాపారావు యువజన సంఘం నగర అధ్యక్షులు గోనే శ్రీ శ్రీ రూరల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన సదస్సు

## రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎంవిఐ శంకర్ నాయక్

వైరా జనవరి 19 (ప్రజాకలం న్యూస్) వైరా నియోజకవర్గ కేంద్రంలో బాలికోన్నత పాఠశాల నందు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని కోరారు. రోడ్లు దాటేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ గూర్చి వివరించారు. రోడ్లపై గల జీబ్రా లైన్స్ గురించి, సిగ్నల్స్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. వాహనదారులు నడిపేవారు అతివేగాన్ని నిరోధించి జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్సు కలిగి ఉండాలని హెల్మెట్లు, సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలను ప్రమాదాలు జరిగినప్పుడు అవి కాపాడతాయని వివరించారు. ప్రమాదాలు వెంటనే 100 డయల్ కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఎంసిపి ఐ(యు) డిమాండ్

క్షేత్ర స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పర్చాలి- ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

జనవరి 19, నల్లవెల్లి మండలం ప్రజాకలం ప్రతినిధి : ప్రజా వ్యతిరేక మనువాద పాలకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సిద్ధం చేయాలని, అలాగే ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందుకు పార్టీ శాఖలను పటిష్ట పర్చాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నల్లబెల్లి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన స్థానిక నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయ స్థలంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మనువాద భావజాలాన్ని పెంపొందిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు పోరాడే వ్యక్తులను శక్తులను నియంతృత్వ ధోరణితో తప్పుడు కేసులు పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందని మళ్లీ గెలిచేందుకు ప్రజలను మభ్యపెట్టి నిలవడానికి ప్రయత్నిస్తుందని అయోధ్య రామ మందిరం నిర్మాణం అని ఏదిఏమైనా మతోన్మాదులను గద్దె దించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అలాగే ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య కుసుంబ బాబూరావు కన్నం వెంకన్న జిల్లా డివిజన్ నాయకులు జన్ను రమేష్ మార్త నాగరాజు కర్నె సాంబయ్య నాగెల్లి వెంకటేష్ ఎసేబు తదితరులు పాల్గొన్నారు.



# ఎటపాకలో ఆగని అక్రమ మట్టి , ఇసుక దందా

- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం...?
- అధికార పార్టీ పేరుతో అరాచకం , దందాలు...?
- అధికార పార్టీకి అపఖ్యాతి మూట కడుతున్నదెవరు...?
- ఇకనైనా ఈ మాఫియాకు అడ్డుకట్ట పడేనా...?






ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 19: కంచె చేను మేసిన చందంగా ఎటపాక మండలంలో ప్రస్తుత పరిస్థితి తయారైంది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రభుత్వంలో అవినీతికి తావు లేదంటూ బహిరంగంగా ప్రకటించి పరిపాలన సాగిస్తుంటే , కొందరు ప్రబుద్ధులు మాత్రం తాము అధికార పార్టీకి చెందిన వారమంటూ , తమ వెనుక పెద్ద పెద్ద నేతలు వున్నారని , తమకేమీ కాదని ప్రగల్భాలు పలుకుతూ పార్టీకి అపఖ్యాతి తెచ్చేలా పనులు సాగిస్తున్నారు. ఆదర్శంగా నిలవాల్సిన చోటా మోటా గల్లీ నాయకులైన వీరు. అధికార పార్టీ పేరుతో జనాల్లో చెప్పుకు తిరుగుతూ తెలంగాణా భద్రాచలం పట్టణానికి చెందిన వ్యక్తులను కలుపుకుని మాఫియా ముఠాగా మారి ఎటపాక మండలంలో పట్టపగలే టిప్పర్ లారీలతో అక్రమంగా మట్టి , ఇసుక రవాణాకు తెర దీసి , అడ్డంగా దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్నా మండలంలో వీరికి అడ్డుకట్ట వేసే వారే కరువయ్యారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం వీరి తీరుపై అడపా దడపా చర్యలు చేపట్టినా ఫలితం శూన్యం. మైనింగ్ అధికారుల చర్యల గురించి అసలు ఊసే లేదు. ఎటపాక మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలోనే ఈ తతంగం జరుగుతుంటే అధికారులు తమకేమీ పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా తయారైందో ఇట్టే అర్థమవుతుంది. దీంతో సదరు మాఫియా బ్యాచ్ మరీ రెచ్చిపోతూ అంతా మా ఇష్టం..! మమ్మల్ని ఆపేదెవరు..? మాకు అడ్డొచ్చేదెవరు...? అంటూ బహిరంగంగానే అధికారులకు , మీడియాకు సవాల్ విసురుతున్నారు. ఇటువంటి అక్రమాల గురించి మీడియాలో కథనాలు రాస్తే మాత్రం సదరు మాఫియా వ్యక్తులు విలేకరులపై బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. మా వద్ద మీరు డబ్బులు డిమాండ్ చేశారు. మమ్ముల్ని , మా సిబ్బందిని దూషించారు. మీ అంతు చూస్తాం , మీపై కేసులు పెడతామంటూ విలేకరులపై ముందస్తు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని సమాచారం. దాంతో వీరి ఆగడాలు శృతి మించి ఎటపాకలో ఏమాత్రం ఆగడం లేదనేది అతిశయోక్తి కాదేమో. ప్రభుత్వ భూముల్లో అర్ధరాత్రి , అపరాత్రి అనే తేడా లేకుండా అక్రమ మట్టిని తవ్వి అమ్ముకొని కాసులు దండుకుంటున్నారు. మండల కేంద్రంలో కొందరు అనధికార ఇసుక ర్యాంపు తయారు చేసుకుని యద్ధేచ్ఛగా రాత్రిపూట అక్రమ ఇసుక రవాణాను సాగిస్తున్నారు. ఇంత జరిగినా అధికారులు ఏమి చేయలేని స్థితిలో పరిస్థితి వున్నట్టు అర్థం అవుతుంది. దీంతో మండల ప్రజలు , ప్రజా సంఘాలు వారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు , అధికార పార్టీ పెద్దలు సైతం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి చర్యలను ఖండించాల్సిన అవసరం వుంది. లేని పక్షంలో ఈ మాఫియా ముఠా అధికార పార్టీకి , ప్రభుత్వానికి లేనిపోని ఆరోపణలతో చెడ్డపేరు మరింత తీసుకురావడం ఖాయం. ఇకనైనా అధికారులు తమ తీరు మార్చుకుని మండలంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని మాఫియాకు చెక్ పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి సంబంధిత అధికారులు ఈ మాఫియాపై ఏ విధమైన చర్యలకు ఉపక్రమిస్తారో వేచి చూడాల్సిందే...!

## నిబంధనలను ఉల్లంఘించిన 5 బస్సులపై కేసులు నమోదు

### అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు.

విశాఖ, మర్రి పాలెం జనవరి 19, (ప్రజా కలం).. సంక్రాంతి పండుగ సందర్భంగా



నేడు ఎన్. ఏ డి కొత్త రోడ్డు, ఎన్.ఎన్.టి.ఎల్ మరియు అగనంపుడి టోల్ గేట్ వద్ద ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 5 బస్సులపై కేసులను నమోదు చేయడం జరిగింది. ఈ నెల 13 నుంచి ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 67 బస్సులపై కేసులు నమోదు చేశామని, ఈనెల 17 వరకు తనిఖీలు నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు. ఈ తనిఖీలలో యం.వి.ఐ లు హరి ప్రసాద్, ప్రవీణ్ కుమార్, మన్మోహన్, లలిత పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వా పథకాలు సద్వినియం చేసుకోవాలి

### :పల్లె రమేష్ యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం:19 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గురువారం గజ్వేల్ నియోజకవర్గం లోని కుట్యాల్ గ్రామంలో ఏర్పాటు చేశారు. బ్యాంక్ అధికారులు లక్ష్మక్కపల్లి సర్పంచ్ అనబోయిన నర్సింలు ఐడిబిఐ బ్యాంక్, మంజీరా మేనేజ్మెంట్ బ్యాంక్ అధికారులు, మెడికల్ అధికారులు ములుగు మండల బిజెపి అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు జన్ ధన్ యోజన ముద్ర లోన్లు కిసాన్ సామాన్ యోజన మరియు ఆరోగ్య భీమా జీవన్ జ్యోతి లాంటి పథకాల గురించి మరియు గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న సేవల గురించి వివరించారు.

ఈ సందర్భంగా ములుగు మండల బిజెపి అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ సేవలను పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలని వివరించారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ ప్రభుత్వం చేపట్టిన అధికారులు గురించి క్షయ వ్యాధిని జయించిన వ్యక్తి పి హెచ్ సి డాక్టర్లు ఆశ వర్కర్ల సహకారంతో అతను క్షయ వ్యాధి నుండి బయటపడ్డానని తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
NW/148/WIII/Tender Notice/ 2023-24 తేది: 18.01.2024
PUB/0060
టెండరు వివరాలు www.ireps.gov.in లో ఇప్పటికే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం. 01 టెండర్ నెం. T-202324-3-088 అథారిటీ: Sr. DEN/Co-ord పని వివరణ: NED డివిజన్: MMR-MUE సెక్షన్: KMV - BDU స్టేషన్ల మధ్యన కి.మీ. 151/4-5 వద్ద మ్యాన్డ్ LC నెం. 68కి బదులుగా లిమిటెడ్ హైట్ సబ్-వే ఏర్పాటు చేయుట. టెండర్ విలువ (రూ.): 38610009.11 బయానా (రూ.): 343100.00 పూర్తి చేయాల్సిన కాలం: పన్నెండు నెలలు టెండరు ఫారం ధరం (రూ.): 0.


క్ర.సం. 02 టెండర్ నెం. T-202324-3-089 అథారిటీ: Sr. DEN/Co-ord పని వివరణ: నాందేడ్ డివిజన్: MMR-MUE సెక్షన్: (i) TRR(P): 2.00 కి.మీ.లు- PSC6 స్లీపర్స్ / 1540/1660 పై కొత్త R-260 గ్రేడ్ రైల్స్/ 60 కి.గ్రా. రైల్స్‌తో PSC5/PSC6 స్లీపర్/ 1540/1660పై ప్రస్తుతమున్న 52Kg/90UTS రైల్స్ యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరి) (అనుబంధం ప్రకారం ప్రదేశాల) & (ii) వివిధ ప్రదేశాల వద్ద మొత్తం 56.250 కి.మీ.ల కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 350mm కు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రికూప్‌మెంట్‌తో పాటు 1660 నెం.లు/ కి.మీ.తో కొత్త PSC6 స్లీపర్లు (RT-2496)తో 52 కి.గ్రా/ 90uts రైల్స్ క్రింద వేయబడిన ప్రస్తుతమున్న PSC5/PSC6 స్లీపర్స్ 1540/1660 యొక్క TSR(P) (ప్రదేశాలు అనుబంధంలో చూపబడినవి) (ADEN/PAU's అధికార పరిధి క్రింద సెస్ మరమ్మత్తుల కొరకు మిగిలిన ఎర్త్ వర్క్) టెండర్ విలువ (రూ.): 8379591.38 బయానా (రూ.): 167600.00 పూర్తి చేయాల్సిన కాలం: పన్నెండు నెలలు టెండరు ఫారం ధరం (రూ.): 0.

క్ర.సం. 01 టెండర్ నెం. T-202324-3- 088 ఇదే స్వభావం కలిగిన పని (50 లక్షలకు పైగా వ్యయం గల పనుల కొరకు): బాక్స్ పుష్షింగ్/ పైప్ జాకింగ్ టెక్నిక్‌తో ప్రమేయం గల బ్రిడ్జ్ నిర్మాణం కలిగియున్న ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పని లేదా PSC స్లాబ్/ PSC గిర్డర్/ PSC బాక్స్ లాంచింగ్ మరియు కాస్టింగ్‌తో ప్రమేయం గల బ్రిడ్జ్ పని.

క్ర.సం. 02 టెండర్ నెం. T-202324-3- 089 ఇదే స్వభావం కలిగిన పని (50 లక్షలకు పైగా వ్యయం గల పనుల కొరకు): జోనల్ పనులు మినహా ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పని.

పైన తెలిపిన టెండరు తేది: 12.02.2024న 15.00గం॥లకు మూసివేయబడుతుంది.
A0068 Sr.DEN/West/నాందేడ్
తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.

## మూసీ ప్రక్షాళనపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్




మొదటి పేజీ తరువాయి...

నయా పూల్ వంతెన హైకోర్టు సమీపంలో అఫ్జల్ గంజ్ వద్ద ఉంది. ఇవికాక డబీర్‌పూరా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద కూడా వంతెనలు ఉన్నాయి. హైదరాబాదు నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను నాలాల్లో వదలడం, గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలో మురికినీరును మూసీనదిలోకి వదలడంతో మూసీ ఒక మురికి కాలువగా మారింది. ప్రతిరోజూ జంటనగరాల నుంచి వెలువడుతున్న 350 మిలియన్ లీటర్ల మురికినీరు, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు నదిలో కలుస్తున్నవని అంచనా. **థేమ్స్ తరహాలో అభివృద్ధి...** లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో మూసీ నదిని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయ డం ద్వారా నగర సుందరీకరణతో పాటు కాలుష్యం కోరల నుంచి హైదరాబాద్ ను బయట పడేయొచ్చని భావిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాము మూసీ అభివృద్ధి కోసం సహకరి స్తామని వారు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లతో సమావేశమయ్యారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో గురువారం ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధం ప్రజాస్వామ్యమే. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపర చడమే అత్యవసరం' అన్నారు. యునెస్కో 1016 సంవత్సరంలోనే లండన్ లోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలోనే ఈ సమావేశం జరిగింది. లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 'నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి.. వీటన్నింటికీ విరుగుడు ప్రజాస్వామ్యం పటిష్టం చేయటం ద్వారానే సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం.' అన్నారు. ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మ గాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశానికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గదర్శకం..' అన్నారు. ఇదే సందర్భంగా తన స్వీయ అనుభవాలను సీఎం వారితో పంచుకున్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం. నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, పార్టీ ఎంచుకున్న ప్రజాస్వామ్య భావనతోనే నాకు ఇంతటి అవకాశం వచ్చింది. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశాలు అసలైన ప్రజాస్వామ్యం ద్వారానే సాధ్యమవుతాయి' అన్నారు.

## గ్రామాభివృద్ధికి విరాళం అందజేత

వలిగొండ జనవరి 19 ప్రజాకలం:మండల పరిధిలోని పులిగిల్ల గ్రామాభివృద్ధికి గ్రామానికి చెందిన కళ్లెం సుదర్శన్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా




సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ఊరుపై మమకారంతో గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, ఉపసర్పంచ్ పైళ్ల రవీందర్ రెడ్డి, వడ్డేమాన్ మహేందర్,వేముల అమరేందర్,నక్కల సందీప్ రెడ్డి,మారబోయిన రాజు, మెరుగు నాగలక్ష్మి,బుగ్గ వెంకటేశం,వాకిటి వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి బూడిద పావని,పైళ్ల గణపతి రెడ్డి, బొబ్బల కృష్ణారెడ్డి,ఆలేటి కొండల్,జక్కిడి చంద్రారెడ్డి,బుగ్గ శ్రీనివాస్ రెడ్డి,కాసాని జనార్ధన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి చేయూత


వలిగొండ జనవరి 19 ప్రజాకలం: మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని శుక్రవారం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసర ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం కోసం పూర్తి సహకారం అందజేస్తానని, ఆలయ నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చులు ఆయన భరించనున్నట్లు యాదవ సంఘం సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను యాదవ సంఘం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మర్ల మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బిక్షపతి,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సత్య రాములు,గ్రామ ఉపసర్పంచ్ నరసింహ,యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ జనవరి 19 ప్రజాకలం: మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బూడిది నరసింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని



కుటుంబానికి పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వెలిమినేటి జంగారెడ్డి ఏజేఆర్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చిన ఐదువేల రూపాయలను శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

వలిగొండ జనవరి 19 ప్రజా కలం :మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమీక్ష సన్నివేశాన్ని సర్పంచి కొమురెల్లి రమా బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి రమా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గతరోడ్లు,మంచినీటి సౌకర్యం,గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని పనుల పట్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అన్నిరకాల వర్గాల ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరు సహకరించుకోవాలని తీర్మానించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు నిధులు మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లం సరిత, ఉపసర్పంచ్ జక్క రాజేందర్ కుమార్ రెడ్డి,వార్డు మెంబర్లు ఈరబోయిన యాదలక్ష్మి, వడ్లకొండ నరసింహ,చిట్యాల లింగస్వామి,కొలిచెల్మి పద్మ, మాజీ ఉపసర్పంచ్ ఈరబోయిన యాదగిరి,గ్రామ నాయకులు కొమురెల్లి బాల్ రెడ్డి,రేసు బుచ్చిరెడ్డి,ఎడమ నర్సిరెడ్డి,మామిడి మల్లారెడ్డి, కారోబార్ వడ్డెబోయిన వెంకటేశం,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం

శనివారం, జనవరి 20, 2024

## ఆపరేషన్ ఆకర్ష్‌లో వైసీపీ తడబాటు

ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో ఏపీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ బలోపేతం, విపక్ష పార్టీలకు కౌంటర్ ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు రివర్స్ అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ పొత్తులు గేమ్ ఛేంజర్ గా మారబోతున్నాయన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా కాపు సామాజికవర్గం మొత్తం ఏకతాటిపైకి వస్తుందన్న సంకేతాలు బలపడుతూండటంతో వైఎస్ఆర్‌సీపీ అధినేత సీఎం జగన్ బలమైన కాపు నేతల్ని పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. జనసేన పార్టీకి, పవన్ కల్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా క్రికెటర్ అంబటి రాయుడును పార్టీలోకి తీసుకోవాలని అనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంతో సీఎం జగన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ అధినేత శ్రీనివాసన్ కొన్ని జగన్ అక్రమాస్తుల కేసుల్లో నిందితడిగా ఉన్నారు. ఈ క్రమంలో ఉన్న సంబంధాలను ఉపయోగించుకుని అప్పటికీ ఐపీఎల్ లో ఆడుతున్న అంబటి రాయుడును రాజకీయాల్లోకి ఆకర్షించినట్లుగా తెలుస్తోంది. ఐపీఎల్‌లో కీలక మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలోనే రెండు, మూడు సార్లు తాడేపల్లికి వచ్చి సీఎం జగన్ తో సమావేశం అయ్యారు. తర్వాత సీఎస్కే కప్ గెలిచిన సందర్భంలో ఆ కప్‌ను తీసుకొచ్చి సీఎం జగన్‌కు చూపించారు. ఐపీఎల్ ముగిసినప్పుడే తన కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రాయుడు.. ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పర్యటను చేశారు. గుంటూరు పార్లమెంట్ స్థానం టార్గెట్ గా ఆయన ఆ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనలు చేశారు. ఆయన పర్యటనను ఐ ప్యాక్ సభ్యులు కోఆర్డినేట్ చేశారని ఇమేజ్‌ను బిల్డ్ చేసే ప్రయత్నాలు చేశారని వైసీపీ వర్గా?లు చెబుతాయి. తర్వాత ఆయన అధికారికంగా వైసీపీలో చేరారు. కానీ పది రోజులకే రాజీనామా చేశారు. నిజానికి అంబటి రాయుడుతో పవన్ కల్యాణ్ ప్రభావానికి కొంత చెక్ పెట్టవచ్చని అనుకున్నారు. కానీ వైసీపీకి రాజీనామా చేసిన కొద్ది రోజులకే పవన్ కల్యాణ్ ను కలిసిన అంబటి రాయుడు తమ వేవ్ లెంగ్త్ కలిసిందని ప్రకటించారు. పవన్ కల్యాణ్‌తో కలిసి పని చేస్తానని కూడా చెప్పారు . దీంతో అంబటి రాయుడు ప్రయోగం వైసీపీకి వికటించినట్లయింది. ఇక పవన్ కల్యాణ్‌తోనే ఢీ అంటే ఢీ అన్నట్లుగా సవాళ్లు చేసిన ముద్రగడ పద్మనాభం ద్వారా పవన్ ప్రభావాన్ని తగ్గించి కాపు ఓట్లలో చీలిక తేవాలని సీఎం జగన్, వైసీపీ వ్యూహకర్తలు వైసిన ప్రణాళికలు కూడా రివర్స్ అయ్యాయి. నిజానికి ముద్రగడ పద్మనాభం వైసీపీకి చాలా దగ్గర. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకు వెళ్లడం ద్వారా ఆయన ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచగగలిగారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ల గురించి మాట్లాడి వైసీపీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టలేదు. పైగా ఉద్యమం నుంచి వైదొలుగుతున్నానని ప్రకటించారు. పవన్ కల్యాణ్‌తో సవాళ్లు కూడా చేశారు. వారాహి యాత్ర సందర్భంగా తనపై పోటీ చేయాలని పవన్ కు ముద్రగడ సవాల్ చేశారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై పవన్ చేసిన విమర్శలను తాను తిప్పికొట్టారు. ఇక వైసీపీలో చేరడం ఖాయమని అనుకున్నారు. జనవరి ఒకటో తేదీన ప్రకటిస్తారని అనుకున్నారు. ఏమయిందో కానీ ముద్రగడ కూడా వైసీపీలో చేరేది లేదని ప్రకటించారు. అంతే కాదు అయితే టీడీపీ లేకపోతే జనసేనలో చేరుతాను కానీ వైసీపీలోకి వచ్చే ప్రశ్న లేదని ప్రకటించారు. టీడీపీ అంటేనే అగ్గిమీద గుగ్గిలం అయ్యే ముద్రగడ.. టీడీపీలో అయినా చేరుతానని చెప్పడం వాతావరణంలో వచ్చిన మార్పును సూచిస్తోంది. ఆయన ఏ పార్టీలో చేరుతారో ఇంకా క్లారిటీ రాలేదు కానీ.. వైసీపీకి మాత్రం దూరమయ్యారు. ముద్రగడకు కాపుల్లో ఉన్న ఇమేజ్ ను.. జనసేన ప్రభావాన్ని తగ్గించడానికి ఉపయోగించుకుందామని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యారు.అంబటి రాయుడు, ముద్రగడ పద్మనాభం మాత్రమే కాదు కాపు సామాజికవర్గంలో పలుకుబడి ఉన్న వంగవీటి రాధాను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ హైకమాండ్ ప్రయత్నించింది. మాజీ మంత్రి కొడాలి నాని ద్వారా పూర్తి స్థాయి ప్రయత్నాలు చేసింది. అడిగిన సీటు కేటాయించడంతో పాటు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని ఆఫర్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. కానీ వంగవీటి రాధాకృష్ణ వీటన్నింటినీ తోసి పుచ్చారు. తెలుగుదేశం పార్టీని వీడేది లేదన్నారు. నిజానికి వంగవీటి రాధాకృష్ణను వైసీపీ అధినేత జగన్ 2019 ఎన్నికల సమయంలో వద్దనుకున్నారు. తాను వదిలి పెడితే గాలికి కొట్టుకుపోతావని ఆయన హెచ్చరించారని ఆత్మగౌరవాన్ని కించపరిచారని వంగవీటి రాధాకృష్ణ పార్టీకి రాజీనామా చేసినప్పుడు ఆరోపించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అందుకే స్వయంగా దూతల్ని పంపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మధ్య కాలంలో చాలా సార్లు వంగవీటి వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. వంగవీటి రాధాకృష్ణకు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ మంచి మిత్రులు. ఏదో సందర్భంలో కలిసినప్పుడు ఫోటోలు బయటకు వస్తున్నాయి. అలా వచ్చినప్పుడల్లా పార్టీ మార్పు ప్రచారం జరుగుతోంది . కానీ రాజకీయంగా లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తున్న వంగవీటి రాధా .. రూమర్స్ వచ్చినప్పుడల్లా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు.టిక్కెట్ల కసరత్తులో భాగంగా కొంత మంది కాపు నేతలకు సీఎం జగన్ టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లోని కీలకమైన కాపు నేతలు పార్టీకి దూరమవుతున్నారు. జ్యోతుల చంటిబాబు, పెండెం దొరబాబు వంటి వారు తమ దారి తాము చూసుకుంటామని ఇప్పటికే ప్రకటించారు. గుడివాడ అమర్నాథ్‌కు టిక్కట్ ప్రకటించకుండా త్రిశంకు స్వర్గంలో ఉంచారు. కాపు నేతల విషయంలో వైసీపీ హైకమాండ్ ధోరణి సరిగ్గా లేదన్న ప్రాచరం జరుగుతోంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ కాపు సామాజికవర్గ పెద్దలను ఉద్దేశించిన రాసిన లేఖ కూడా హైలెట్ అవుతోంది. తనను తిట్టిన వారికి కూడా ఎప్పుడు వచ్చినా జనసేన తలుపులు తెరిచే ఉంటాయని ఆ లేఖలో ఆఫర్ ఇచ్చారు . ఇది కూడా వైసీపీలో ఆదరణ దక్కని కాపు వర్గ నేతలకు మంచి ఆఫర్ లా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎలా చూసినా కీలకమైన కాపు పెద్దల్ని పార్టీలో చేర్చుకుని జనసేన పార్టీ ప్రాబల్యం వీలైనంత వరకూ తగ్గించాలని..కాపు ఓట్లలో చీలిక తీసుకు రావాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫెయిలవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## హ్యాకింగ్.. కింగ్ ఎవరు..




హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీతో సమాచార రంగంలో విప్లవాత్మకంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ట్విటర్, వాట్సాప్ , ఫేస్ బుక్ ఇన్ స్టా గ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలు జనంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు ప్రతి ఒక్కరు ఒకటికి మించి సోషల్ మీడియా ఖాతాలను నిర్వహిస్తున్నారు. ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాలను సైబర్ నేరగాళ్లు వరుసగా హ్యాక్ చేస్తున్నారు. దీంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో రాజకీయ, సినీ ప్రముఖుల ఖాతాలను హ్యాక్ చేస్తున్నారు. తెలంగాణలో రాజకీయ నేతల సోషల్ మీడియా ఖాతాల వరుసగా హ్యాక్ అవుతున్నాయి. ఈ జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా చేరారు. తన సోషల్ మీడియా ఖాతాలను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఎక్స్ సహా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను హ్యాక్ చేశారని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. డీసీపీ, సైబర్ సెక్యూరిటీ విభాగాన్ని ట్యాగ్ చేస్తూ కవిత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్లు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలోగి చొరబడి...సంబంధం లేని వీడియోను పోస్టు చేసినట్టు వెల్లడించారు.ఇటీవలే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోషల్ మీడియా ఖాతాలు హ్యాంకింగ్ కు గురయ్యాయి. మంత్రి రాజనర్సింహా సోషల్ మీడియా అకౌంట్ ను...సైబర్ నేరగాళ్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మంత్రికి సంబంధం లేని బీజేపీ, టీడీపీ, తమిళనాడుకు చెందిన పలు రాజకీయ పార్టీల ఫొటోలను పోస్టు చేయడం దుమారం రేపింది.గవర్నర్ తమిళిసై సౌందరరాజన్...సోషల్ మీడియా ఖతాలను హ్యాక్ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు గవర్నర్ ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసి పాస్‌వర్డ్ మార్చేశారు. కంపెనీ నియమ నిబంధనలు ఉల్లంఘించారంటూ ఎక్స్ కంపెనీ నుంచి గవర్నర్కు ఓ మెయిల్ వచ్చినట్లు సమాచారం. గవర్నర్ తన అకౌంట్ను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించారు. పాస్‌వర్డ్ తప్పంటూ జవాబు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. తమిళిసైకి సంబంధంలేని పోస్టులు పెట్టారు. గవర్నర్ తమిళిసై ఆదేశాలతో రాజ్భవన్ అధికారులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ఎక్స్ అకౌంట్ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ట్విటర్ ఖాతాను దుండగులు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. కేంద్ర మంత్రుల ఖాతాలు, వివిధ ప్రభుత్వ ఖాతాలు, మంత్రుల ఖాతాలు హ్యాక్ చేస్తున్నట్లు సమాచారం. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిల్లలు, పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాలు కూడా హ్యాక్ చేశారు. వారికి సంబంధం లేకుండా పోస్టులను...సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేస్తున్నారు. ఆ తర్వాత బాధితులంతా తమ ఖాతా హ్యాక్ అయిందంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. గతంలో విదేశాంగ శాఖలోని విదేశీ వ్యవహారాల విభాగం ట్విటర్ ఖాతాను హ్యాక్ చేసినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలను హ్యాకర్లు పట్టుకుంటున్నట్లు సమాచారం.

## ఆ నియోజకవర్గాలపై ఫోకస్

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ ఇప్పటికే సన్నాహాలను ప్రారంభించింది. మూడోసారి అధికారాన్ని చేజి క్కించుకునేందుకు వ్యూహాలను రచి స్తోంది. 400లకు పైగా సీట్ల టార్గెట్ తో ముందుకువెళుతోంది. అయితే, దేశ వ్యాప్తంగా పార్టీ బలహీనంగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ నియోజక వర్గాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతల కు కాషాయ పార్టీ జెండా కప్పేందుకు, పెద్ద ఎత్తున చేరికలను మొదులుపెట్టేం దుకు కమలనాథులు కసరత్తు మొదలు పెట్టారు. తెలంగాణలో కూడా ఆ పనిలో ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. రిజర్వుడు, వీక్ నియోజకవర్గాల్లో స్పెషల్ ఫోకస్ పెట్టిన కమలం పార్టీ అధిష్టానం.. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది.ఇప్పటికే.. 400 సీట్లకు పైగా పార్లమెంట్ సాధించాలని కిందిస్థాయి నేతలకు దిశానిర్దేశం చేసిన పార్టీ.. ఆ రకంగా ప్లాన్ చేస్తోంది. అయితే, పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిసారిం చనున్నట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఆయా పార్లమెంట్ స్థానాల పరిధిలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పార్లమెంట్ ప్రవాస యోజన కార్యక్రమాన్ని చేపట్టిన పార్టీ ఈ నియోజకవర్గాల బాధ్యతలను కేంద్ర మంత్రులకు అప్పగించింది. వారు తమకు కేటాయించిన నియోజక వర్గాల్లో రెగ్యులర్ గా పర్యటిస్తున్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఇప్పటివరకు గెలువని, బలహీనంగా ఉన్న 160 నియోజక వర్గాలను గుర్తించింది. ఇందులో తెలంగాణవి కూడా 14 నియోజకవర్గాలు ఉన్నాయి. బీజేపీ తెలంగాణలో కూడా రిజర్వుడ్, వీక్ గా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నియోజక వర్గాల్లో పార్టీ నుంచి బలమైన అభ్యర్థి లేకుంటే ఇతర పార్టీల్లో ఉన్న బలమైన వ్యక్తిని పార్టీలో కి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.జాతీయ స్థాయిలో ఈ నియోజకవర్గాల్లో జాయినింగ్స్ కోసం జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తవ్డే నేతృత్వంలో ఓ కమిటీని కూడా పార్టీ వేసిందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వరంగల్, పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ లాంటి నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం? ప్రస్తుత ఎంపీలను, మాజీ ఎంపీలను, ఆ నియోజకవర్గం మొత్తం మీద ప్రభావం చూపే వ్యక్తులపై కమలం పార్టీ కన్నేసిందనే ప్రచారం జరుగుతోంది. అయితే, తెలంగాణలో చేరికల కమిటీని ఆ పార్టీ రీవైజ్ చేసింది. ఇప్పటికే ఒకరిద్దరు సిట్టింగ్ ఎంపీలు బీజేపీ టచ్ లో ఉన్నట్టు సమాచారం.. ఇలా చేరిక లతోపాటు.. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను కూడా ముందుగానే ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

## కదులుతున్న గొర్రెల డొంక



హైదరాబాద్ : నాంపల్లిలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైల్స్ మాయం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పశుసంవర్ధక శాఖ కేసులను తెలంగాణ ప్రభుత్వం ఏసీబీకి బదిలీ చేసింది. ఫైల్స్ మాయం, నిధుల స్వాహా కేసులను ఏసీబీకి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గొర్రెల పంపిణీ నిధుల బదిలీల్లో ఉన్నతాధికారుల ప్రమేయం ఉన్నట్లు తేలింది.. ఇప్పటికే పలువురిపై అక్రమాలపై కేసులు నమోదయ్యాయి.. నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచి మొత్తం రూ.2 కోట్లకు పైగా నిధులు దారిమళ్లించారనే అభియోగాలు అధికారులపై నమోదయ్యాయి.. అయితే ఇదే కేసులో ఇటీవల గచ్చిబౌలి పోలీసులు నలుగురిపై చీటింగ్ కేసు నమోదు చేశారు.. తాజాగా ఈ కేసును ఏసీబీకి బదిలీ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు కాగానే పలుచోట్ల ఫైళ్లు మాయం దగ్ధం కావడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ మాసబ్ ట్యాంక్ లోని పశు సంవర్ధక శాఖ ఆఫీసులోకి అక్రమంగా ప్రవేశించి, సిబ్బంది సహాయంతో బీరువాలో ఉన్న ఫైళ్లను చింపివేసి, కొన్ని ముఖ్యమైన ఫైల్స్ను తన కారులో తీసుకెళ్లాడు. ఈమేరకు వాచ్మెన్ మందాల లక్ష్మయ్య ఫిర్యాదుతో పోలీసులు కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేశ్, ప్రశాంత్‌లపై కేసు నమోదు చేశారు. బినామీ పేర్లతో ఖాతాలు తెరిచి రూ.2.08 కోట్ల నిధుల దారి మళ్లింపు, పశుసంవర్ధక భవన్‌లో ఫైళ్లు మాయమైన ఉదంతాలపై పోలీసులు కొంత విచారణ జరిపారు. నిధుల మళ్లింపు వ్యవహారంలో నలుగురు అధికారులు, ఇద్దరు గొర్రెల దళారులపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే పోలీసులు కొంతమేర దర్యాప్తు చేపట్టినా మరింత లోతైన దర్యాప్తు అవసరమని భావిస్తున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పశు సంవర్ధక శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, దళారులు కుమ్మక్కై నిధులను దారి మళ్లించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా పనిచేస్తున్న రవికుమార్, ఆదిత్య కేశవ్‌సాయి, రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో ఇద్దరు అధికారులు, కాంట్రాక్టర్లు, దళారులు కలిసి గతేడాది ఆగస్టు 13 నుంచి 23 మధ్యకాలంలో ఏపీలో పర్యటించారు. 18 మంది రైతుల నుంచి 133 యూనిట్లు (2,793 గొర్రెలు) సేకరించారు. వాస్తవానికి గొర్రెలు విక్రయించిన ఏపీ రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేయాల్సి ఉంది. కానీ అలా చేయకుండా దళారులకు చెందిన బినామీ ఖాతాల్లోకి రూ.2.08 కోట్లు మళ్లించారు. డబ్బులు రాకపోవటంతో ఏపీ రైతులు కాంట్రాక్టర్‌ను నిలదీశారు. పశుసంవర్ధక శాఖ డైరెక్టరేట్ లో ఆరా తీయగా డబ్బుల చెల్లింపు పూర్తయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో కాంట్రాక్టర్ వెళ్లి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పశుసంవర్ధక శాఖ ఏడీలు రవికుమార్, ఆదిత్య కేశవ్ సాయితోపాటు ఇద్దరు దళారులపై ఐపీసీ సెక్షన్లు– 406, 409, 420 ప్రకారం గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కల్యాణ్ కుమార్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ కార్యాలయానికి వెళ్లి కీలక ఫైళ్లను చించేసి, కాగితపు ముక్కలను బస్తాలో మూటగట్టుకొని తన కారులో వేసుకొని వెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రంలోని గొల్ల–కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో ఒప్పందం చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా చిన్నవి, నాణ్యత లేని, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ–సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఏసీబీ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఆరు గ్యారంటీల స్టేటస్ తెలుసుకోండి

హైదరాబాద్ : ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ప్రజా పాలన పేరుతో ఇప్పటికే ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ప్రత్యేకంగా అధికారులను నియమించి.. కౌంటర్లు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తులను స్వీకరించడం మాత్రమే కాకుండా వాటిని ఆన్లైన్ చేసే పనిని కూడా వేగంగా ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తయినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే గతంలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకుంటే.. దానికి సంబంధించిన స్టేటస్ తెలుసుకునే అవకాశం ప్రజలకు ఉండేది కాదు. కానీ గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా వినూత్నమైన విధానాలకు శ్రీకారం చుట్టింది.ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. వాటిని ఆన్లైన్ చేయడం పూర్తి చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత తెలివిగా వ్యవహరిస్తోంది. దరఖాస్తులకు సంబంధించి స్టేటస్ చెక్ కోసం నేరుగా ప్రజలకే అవకాశం ఇచ్చింది.. ప్రజాపాలన అభయ హస్తం వెబ్సైట్లో అప్లికేషన్స్ స్టేటస్ విండో ఓపెన్ చేసింది. ప్రజలు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్న సమయంలో తమకు ఇచ్చిన రిసిప్ట్ నెంబర్ ఎంటర్ చేసి తమ ప్రజాపాలన అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఆ లింకు ద్వారా దరఖాస్తు స్థితి తెలుసుకోవచ్చు. దరఖాస్తు నెంబర్ ఎంటర్ చేసి దాని కిందనే ఉన్న క్యాప్చా ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వ్యూ స్టేటస్ పై క్లిక్ చేస్తే దరఖాస్తు ఇది తెలుస్తుంది. ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముగిసింది. ఇక ఈ దరఖాస్తులను డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వం అధికారుల ఆధ్వర్యంలో ప్రజల నుంచి స్వీకరించింది. ఎనిమిది రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఒకటి పాయింట్ ఒకటి ఒకటి ఎనిమిది రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఒకటి పాయింట్ ఒకటి ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 1.11 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. అభయ హస్తం గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు, ఇతర పథకాలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. ఇకఈ ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సబ్ కమిటీకి చైర్మన్ గా ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వం నియమించింది. సభ్యులుగా మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ను నియమించింది. వీరు ఆరు గ్యారెంటీల అమలును నోడల్ అధికారుల సహాయంతో పర్యవేక్షిస్తుంటారు. అర్హులైన అందరికీ ఈ పథకాలు వర్తించేలాగా చర్యలు తీసుకుంటారు. ప్రతిపక్షాలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో 6 గ్యారంటీల అమలును పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. దరఖాస్తుల ప్రక్రియను ఎనిమిది రోజుల్లో ముగించిన ప్రభుత్వం.. అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అవకాశం కల్పించింది. ఆ కాల పరిమితిలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

## అక్రమార్కులపై కొరడా

కరీంనగర్ : భూ దందాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టే పనికి శ్రీకారం చుట్టారు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు. కరీంనగర్‌లో వేళ్లూనుకున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన 'సిట్' కార్య రంగంలోకి దిగింది. సిట్ చేపట్టిన ఫస్ట్ ఇన్వెస్టిగేషన్ కేసులో ఇద్దరి అరెస్ట్ జరగడంతో కరీంనగర్ అక్రమార్కుల్లో దడ మొదలైంది. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్ తోట రాములు,చీటీ రామారావులను వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిమ్మశెట్టి శ్యాం అనే మరో వ్యక్తిపైనాకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కరీంనగర్ భగత్ నగర్‌లోని కొత్త రాజిరెడ్డి అనే వ్యక్తికి చెందిన భూమి విషయంలో చీటి రామారావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకుని తనను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. బాధితుని ఆరోపణలపై అప్పటి అధికారులు నిందితులపై చర్యలు తీసుకోవడంలో మీనామేషాలు లెక్కించారు. ఈ వ్యవహారంపై తనకు న్యాయం చేయాలంటూ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధితుడు రాజిరెడ్డి మీడియా ముందుకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని కలిసి బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించాడు. దీంతో ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్పోరేటర్ తోట రాములు, చీటి రామారావు, నిమ్మశెట్టి శ్యాంలపై ఐపీసీ సెక్షన్ 447, 427 తీ/లి 34లలో కేసు నమోదు చేశారు. ఇందులో కార్పోరేటర్ తోట రాములు, చీటి రామారావులను బుధవారం అరెస్ట్ చేసినట్టు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

## ఫ్రీ కరెంట్ కండిషన్ ఇలా...

మెదక్ : తెలంగాణలో ఆరు గ్యాంటరీల అమలుకు కేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇందులో రెండు హామీలను ఇప్పటికే అమలు చేస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతోంది. డిసెంబరు 9న ప్రారంభమైన ఈ పథకానికి మహిళల నుంచి ఆదరణ లభిస్తోంది. ఉచిత ప్రయాణం బాగుంది కానీ, ఉచితం విద్యుత్ ఎప్పుడు అమలు చేస్తారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ హామీల్లో గృహజ్యోతి పథకం కీలకమైంది. అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో ఈ హామీ కూడా ఓటర్లను బాగా ఆకర్షించింది. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మేనిఫెస్టోలో చేర్చింది. ఇది అమలైతే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది లబ్ధి పొందుతారు. ఎప్పటి నుంచి గృహజ్యోతి ప్రారంభిస్తారు అని చాలా మంది ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన నేపథ్యంలో ఈనెలలోనే అమలు చేస్తారా లేక వచ్చే నెలలో ప్రారంభిస్తారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఎన్నికల ప్రచారంలో భాగంగా కరెంటు బిల్లులపై పలు సందర్భాల్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్‌ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా, జనవరి 19, (ప్రజా కలం):** ఇటీవల లారీ యాక్సిడెంట్ కి గురైన పంజుగుల గ్రామానికి చెందిన కల్వకుర్తి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్శపాకుల రమేష్ ని మహబూబ్నగర్ ఎస్.వి.ఎస్ హాస్పిటల్ లో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి గారు పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని , అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు.తక్షణ ఆర్థిక సహాయంగా 10 వేలు కుటుంబ సభ్యులకి అందజేశారు. డాక్టర్‌లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. వీరితో పాటు యువజన కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసుదేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎంపీగా చల్లా వంశీ చందు రెడ్డి గెలిపించుకుందాం..

### బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పరుశపాకుల శేఖర్



**మహేశ్వరం, జనవరి 19, (ప్రజా కలం):** పార్లమెంట్ ఎంపీగా చల్లా వంశీ చందు రెడ్డి గెలిపించుకుందాం అని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పరుశపాకుల శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీ చంద్ నాయకుడు క్రమశిక్షణ గల వ్యక్తి అందరిని ఆప్యాయంగా పిలిచే కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానం కాంగ్రెస్ జెండా అంటే ప్రాణంతో ప్రేమించే నాయకుడు సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు కాబోయే పార్లమెంట్ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి నిత్యం రాహుల్ గాంధీ బాటలో నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ యువత యువకులకు ఆదర్శంగా నిలుస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలిపించుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా వంశన్న కొరకు మనం మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం వంశీచంద్ రెడ్డి ని గెలిపించాలని మన మందరం కలిసికట్టుగా పనిచేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎలా గెలిపించామో కరుడుగడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు అందరం కలిసికట్టుగా మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీగా వంశీ చంద్‌ను గెలిపించుకోవాలని కోరారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి

**మహేశ్వరం, జనవరి 19, (ప్రజా కలం):** ప్రగతి భవన్‌లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, నరేందర్ నాయక్,మదన్



పాల్ రెడ్డి , తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివగళ్ల యాదయ్య, సబవత్ నరేందర్, కప్పల రాజు, కాముల మహేష్, దేవేందర్, శ్రావణ్, తొండుపల్లి గిరి, తదితరులు పాల్గొన్నారు.



## మిదాని డిపో ఆధ్వర్యంలో బస్ టెర్మినల్‌ను ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి

**మహేశ్వరం, జనవరి 19, (ప్రజా కలం):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ చౌరస్తాలో మిదాని డిపో ఆధ్వర్యంలో బస్ టెర్మినల్ ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, డిపో మేనేజర్ ఆంజనేయులు, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, వల్లపు సుబాన్ యాదవ్, గట్టు బాలకృష్ణ, దీక్షిత్, కంట్రోలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






మంత్రి శ్రీనివాసరెడ్డితో ఏనుగు జంగారెడ్డి

### మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

## ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏనుగు జంగారెడ్డి

**మహేశ్వరం జనవరి 19, (ప్రజా కలం):** రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏనుగు జంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, నరేందర్ నాయక్, మదన పాల్ రెడ్డి, శ్రీశైలం, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కొంతమంది మేమే కౌన్సిలర్ అని దుష్ప్రచారం

### కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు

### కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి

### కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 19, (ప్రజా కలం):** కొంతమంది మిమే కౌన్సిలర్ అని దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానం కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండవా అంటే ప్రాణం కానీ పది సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్నా కాంగ్రెస్ కార్యకర్తగా క్రమశిక్షణగా ఉన్నాం అధికారంలో ఉన్న నాయకులు కొన్ని ఫేక్ పథకాలను తీసుకొచ్చి అది ఇస్తాం మీకు ఇది ఇస్తాం అని చెప్పిన భయ పడకుండా మా మీద ఎన్నో దాడులు చేసిన అధికారులు అరెస్టులు చేసిన భయపడకుండా వంశి చందు రెడ్డికి అడుగు జాడల్లో నడుస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలకు అధైర్య పడకుండా భరోసానిస్తూ మనం అధికారంలోకి వస్తామని ఎవ్వరు అధైర్య పడకండి అందరం కలిసి పని చేద్దాం అనే నినాదంతో ముందుకెళ్లి ఈరోజు విజయం సాధించాం కాంగ్రెస్ కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పైన జెండా ఎగరవేయడం జరిగిందని కాంగ్రెస్ కార్యకర్త కరుడుగట్టిన



కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు విజయ డంక మోగించారు. పది సంవత్సరాలు ఎన్నో అపజయాలను మోస్తూ నిందలుమోస్తూ ఈరోజు కొంత మంది మేమే కౌన్సిలర్ అని దుష్ప్రచారం చేస్తున్నారని అది నీకు మంచిది కాదని కష్టపడ్డాడు లేటుగా సుఖపడతాడు ముందుగా సుఖపడ్డాడు తర్వాత కష్టపడతావు అని అన్నారు.

## కార్మిక కర్షక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్న కేంద్రం

### రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.జంగారెడ్డి

**మహేశ్వరం జనవరి 19, (ప్రజా కలం):** కేంద్రం కార్మిక కర్షక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తుందని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి జంగారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 తారీకు వరకు మూడు సంఘాలు సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజల వద్దకి వెళ్లి ప్రచారం కొనసాగించాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి అన్నారు. కార్మిక కర్షక జిల్లా సదస్సు కందుకూరులోని పాషా నరహరి స్మారక భవనంలో దుబ్బాక రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ దేశంలో పేదరికం ని పెంచుతూ దరిద్రాన్ని పెంచి పోషించే ప్రయత్నంలో ఉంటూ కార్పోరేట్ల కొమ్ముగాస్తూ ప్రజలపై పెను బారాల్ని మోపి దుర్మార్గపు పాలన కొనసాగించడం దౌర్భాగ్యం అని అన్నారు, ప్రజా వ్యతిరేకత పక్కదారి పట్టించే దానికోసం మతానికి రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలని తెగ నమ్మడం రైల్వే, విమానం, నవరత్నాల కంపెనీ లను తెగనమ్మి,ప్రభుత్వ రంగం లేకుండా చేశాడు రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికుల్ని, కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు దీనివల్ల దేశంలో ప్రజలు దుర్భరస్థితిగతులను అనుభవిస్తుంటే తను మాత్రం మత రాజకీయాలతో మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బం గడిపే ప్రయత్నాలు చేస్తున్నాడు 4 లేబర్ కోడుల బిల్లుతో కార్మిక




రంగం కుదేలైపోయి రోడ్డున పడే పరిస్థితి వస్తున్నాయి అట్లాగే ఉపాధి హామీ పని దినాలు తగ్గించేసి ఉపాధి లేకుండా చేసే ప్రయత్నం పెద్ద ఎత్తున కొనసాగుతుందన్నారు రైతాంగాన్ని నల్ల చట్టాల పేరుతో దివాళ తీయించి కార్పోరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ పెట్టుబడిదారుల కొమ్ముగాసే ప్రయత్నం చేయటం దుర్మార్గం అన్నారు. నిన్న రిలయన్స్ అంబానీ ప్రకటన చూస్తే మోడీ ప్రపంచంలోనే రాజకీయ చతురత కలిగిన నాయకుడని గొప్ప నాయకుడు అని అభినందించడం రిలయన్స్ ద్వారా 2040 నాటికి 35 లక్షల కోట్ల ఆదాయంలో ఉంటుందని చెప్పేసి అనటం మోడీని, అదాని, అంబానీలు అందలం ఎక్కించటం అంటేనే ప్రజల నెత్తిను భారాలు మోపుతూ ప్రజల్ని నష్టపరిచేటువంటి విధానాలే దీనికి కారణమని అన్నారు కాబట్టి మోడీ విధానాలని ప్రజలకు అర్థం చేయించి ప్రజలను చైతన్యపరిచే దానికోసం ఈ కార్మిక కర్షక సదస్సు ఉపయోగపడుతుందని అందరూ కదిలి పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగించాలని అన్నారు. మతం పేరుతో రాజకీయాల్ని విచ్చిన్నం చేసి మతానికి రాజ్యాంగబద్ధత కల్పించే దానికోసం ప్రయత్నాలు చేయటం ఇది దుర్మార్గమైన పాలన అని ఆన్నారు.

కాబట్టి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మూడు సంఘాల కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొని మోడీ విధానాన్నిఎండగట్టే దానికోసం మోడీ మత ఉన్మాద రాజకీయాలను ప్రజలకు చెప్పి వారిని చైతన్య పరచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు దానికోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రాజు, చంద్రమోహన్ రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు దుబ్బాక రామచందర్, మదుసుదన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి అంజయ్య కే జగన్, జగదీష్ కిషన్ సిహెచ్ జంగయ్య ఏ కుమార్, రుద్ర కుమార్, శేఖర్, బ్రహ్మయ్య ఎల్లేష్ కురుమయ్య ముసలయ్య శేఖర్ రెడ్డి జగన్ భాషయ్య స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది కిరణ్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19, (ప్రజా కలం):** పోచంపల్లి మున్సిపల్ కార్మికుల సమ్మెకు పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకింది కిరణ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికుల వేతనాలు వారి ప్రధాన డిమాండ్లను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని చింతకింది కిరణ్ కోరారు. కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులను నిత్యం ఎంతగానో శ్రమిస్తున్న వారు సమస్యలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని ఆయన అన్నారు తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కిరణ్ కోరారు.



## బీజేవైఎం నూతన రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్‌ని కలిసిన బిజెపి పార్టీ యువ నాయకుడు ఊటు మహేందర్

**మహేశ్వరం, జనవరి 19, (ప్రజా కలం):** బీజేవైఎం నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా సెవెళ్ళ మహేందర్ ఎన్నికైన సందర్భంగా బిజెపి పార్టీ యువ నాయకుడు ఊటు మహేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించిన స్టేట్ టీమ్ లో సెవెళ్ల మహేందర్ ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గా బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా వారి నివాసంలో కలిసి శాలువా కప్పి బోకే అందించి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం పటిష్టత కోసం అహర్నిశలు శ్రమిస్తామని పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని అన్నారు.కష్టపడే వాళ్లకు ఎప్పుడూ బిజెపి పార్టీ గుర్తిస్తుంది అని అన్నారు

# పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్- జనవరి 20,21తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం**

**- పెద్దపెల్లి పార్లమెంటు కౌంటింగ్ కేంద్రం ప్రతిపాదనలు కట్టుదిట్టంగా రూపొందించాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






పెద్దపల్లి,జనవరి 19:(ప్రజా కలం ప్రతినిధి) పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని,2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్,ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఓటర్ నమోదు కార్యక్రమం,పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఓటరు నమోదు కార్యక్రమం,ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపుల ఏర్పాటు,పెండింగ్ ఫారంల పరిష్కారం,పార్లమెంటు ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు.ఓటర్ల నమోదుకు 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.జనవరి 6,2024 న విడుదల చేసిన ముసాయదా ఓటరు జాబితాపై ప్రజల నుంచి జనవరి 22,2024 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని,ఫిబ్రవరి 2,2024 లోగా అభ్యంతరాలను,ఓటర్ క్లైయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి,ఫిబ్రవరి 8,2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 20,21తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటు లో ఉండి,ప్రజలు,ఓటర్ల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని,2024 జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారందరూ ఓటర్ గా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.రాబోయే పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అధికారులు సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణకు అసెంబ్లీ సెగ్మెంట్ లో వారీగా పోలింగ్ కేంద్రాల జాబితా రూపొందించాలని అన్నారు.పార్లమెంటు ఎన్నికలకు కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీ,వాటి నమోదుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు,వాటి లెక్కింపు కట్టుదిట్టంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు సి.హెచ్.మధుమోహన్,వి.హనుమా నాయక్,ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్,షఫీ, ఈశ్వర్,సీనియర్ అసిస్టెంట్ వజాహత్ అలీ,ఐ.టి.సిబ్బంది కిరణ్,వర ప్రసాద్, సంభందిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గుండారం సమ్మక్క- సారక్క జాతర చైర్మన్ గా శంకర్



కమాన్ పూర్,జనవరి19:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం అన్నా నమస్కారం గుండారం సమ్మక్క -సారమ్మ జాతర కమిటీ చైర్మన్ గ పిడుగు శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శుక్రవారం గుండారం గ్రామం లోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల వద్ద సమావేశాన్ని నిర్వహించారు.ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు కమిటీని నియమించుకున్నారు.కమిటీ గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి,గాదె అనురాధ సదయ్య,అడబాల చంద్రయ్య ఆకుల గట్టయ్య జంగిలి అంజి,దండ కిషన్ బొంతల ఓదెలుతో పాటు పిడుగు శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా గుర్రాల సతీష్ ప్రధాన కార్యదర్శిగా గుండా నరసయ్య కోశాధికారిగా జాయింట్ సెక్రటరీగా జంగిలి కనకయ్,బోస్కుల కుమార్ సలహాదారులుగా గుర్రాల రాంపాల్,దామెర లింగయ్య,జంగిలిపోచాలు దామెర దేవయ్య అబ్దుల్ రఫీక్ తోపాటు సభ్యులుగా గుర్రాల శ్రీకాంత్,గోగుల అజయ్,నల్లగొండ అభిరామ్, తంగళ్ళపల్లి నరేష్,రాచకొండ అంజి, పిడుగు రమేష్,గరగంటి రాకేష్,ఆకుల నారాయణ,దాన రాంజీ,బాణాల కుమార్,ఆకుల రమేష్,బోయబోతుల శంకర్,గుర్రాల రాకేష్,కందుల మారుతి, పిడుగు అనిల్,ఆకుల అజయ్,వడ్లకొండ అరవింద్,విష్ణు,రాచకొండ మారుతి, పిడుగు వేణు,నంది హరీష్,దామెర అనిల్,పిడుగురాళ్ల అజయ్,నంది రమేష్,నంది నరేష్,దామెర చరన్, తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు.కాగా ఈ బుధవారం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని చైర్మన్ పిడుగు శంకర్ తెలిపారు.ఫిబ్రవరి 21 నుండి 24 వరకు సమ్మక్క జాతర నిర్వహించబడుతుందని ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

## జనవరి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలు నిర్వహణ

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

పెద్దపల్లి,జనవరి 19:(ప్రజా కలం ప్రతినిధి)పెద్దపెల్లి జిల్లాలో జనవరి 19 నుంచి జనవరి 24 వరకు జాతీయ బాలికలవారోత్సవాలను నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ సమన్వయంతో జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలు,గురుకుల బాలికల విద్యాలయాలు,కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లోని విద్యార్థులకు వ్యాస రచన,క్రీడా పోటీలు,డ్రాయింగ్, స్పీచ్,పేరెంట్స్ మీటింగ్,బేటి బచావో,బేటి పడావో జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విభజన హామీల్ని వెంటనే అమలు చేయాలి


**- టీజేయస్ నాయకులు కంతి మోహన్ రెడ్డి**





మెట్ పల్లి, జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి) :రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయినా, రెండు రాష్ట్రాలకు ఇచ్చిన హామీల్ని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోవడం దారుణం అని తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పునర్విభజన బిల్లు 2014 ప్రకారం అమలు కానీ హామీలకు నిరసనగా ఈ నెల 21 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సదస్సుకి సంబంధించిన పోస్టర్ ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాపై కేంద్రప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. రాష్ట్రస్థాయి సంస్థలు, ఆస్తులతోపాటు ఉద్యోగుల విభజనని కూడా పూర్తి చేసి , రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ని, ఖాజీ పేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, రైతు జన సమితి జిల్లా అధ్యక్షుడు రెబ్బటి మల్లయ్య యాదవ్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి అధ్యక్షులు కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్, యువజన సమితి నాయకులు వెన్నెల శశి కుమార్, మ్యాన సతీష్ కుమార్, విద్యార్థి జన సమితి నాయకులు జిల్లపల్లి దిలీప్, నాచుపల్లి తిరుపతి, కేశపాక తరుణ్, నాయకులు ఏశాల గంగారెడ్డి, మైలరపు లక్ష్మణ్, ఉడుత నాగరాజు, గుమ్మడి నర్సయ్య, బద్ది రాములు, బొల్లం నర్సయ్య, పెట్టెల చిన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో పాస్ పోర్ట్ ఏజెంట్ కార్యాలయాల్లో సీఐడీ దాడులు

**- నకిలీ పాస్ పోర్ట్ తయారు చేస్తున్న ముగ్గురు ఏజెంట్లు అరెస్ట్**






మెట్‌పల్లి, (కోరుట్ల) జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి) :కోరుట్ల పట్టణంలో గల్ఫ్ ఏజెంట్ ల కార్యాలయంతో పాటు వారి ఇండ్లపై సీఐడీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు..సీఐడీ డిఎస్పీ నందిరాం ఆధ్వర్యంలో ఇద్దరు డిఎస్పీలు,10 మంది సీఐ లు,10 మంది ఎస్సై లు ఎనిమిది బృందాలుగా ఏర్పడి కోరుట్ల పట్టణంలోని పాస్ పోర్ట్,గల్ఫ్ ఏజెంట్ల కార్యాలయాలలో, వారి ఇండ్లపై మూడు చోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.. ఈ సందర్భంగా కొన్ని నకిలీ పాస్ పోర్టులు, పాస్ పోర్ట్ ల తయారీకి ఉపయోగించే పలు పత్రాలు,ఇతర వస్తువులు స్వాధీనం చేసుకొని, ఖరోద్దీన్,షేక్ చాంద్ పాషా, అశోక్ రావు ఆనే ముగ్గురు ఏజెంట్లను సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.. వీరు నకిలీ పాస్ పోర్ట్ తయారు చేసి విదేశాలకు పంపిస్తున్నారని సమాచారంతో హైదరాబాద్ నుండి వచ్చిన సిఐడి అధికారులు సోదాలు నిర్వహించారు.. ఒకరు గతంలో కూడా నకిలీ పాస్ పోర్ట్ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు..

## దేవాలయాల తాళాలు మరియు హుండీలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్





మెట్ పల్లి, జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి) :దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి కి చెందిన షేక్ హైదర్ మరియు మోర్తడ్ కు చెందిన ఎర్ర వెంకటి, కొర్వ సంతోష్ అను ముగ్గురు వ్యక్తులు గత ఆరు నెలల కిందట జైల్లో పరిచయం ఏర్పడి జైలు నుంచి విడుదలై వచ్చాక డబ్బులు సులభంగా సంపాదించాలని ఆలోచనతో దేవాలయాల్లో దొంగతనం చేయాలని అనుకుని పై ముగ్గురు వ్యక్తులు కలిసి గత రెండు నెలల కిందట మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో గల సాయిబాబా దేవాలయంలో హుండీ ఎత్తుకెళ్లినారు మరియు గత 15 రోజుల కిందట కోరుట్ల పట్టణంలోని ఎల్లమ్మ గుడిలో హుండీ ఎత్తుకెళ్లినారు మరియు ఆ తర్వాత రోజు ఇబ్రహీంపట్నం మండలం గోధురు లోని పోచమ్మ గుడి లో హుండీ పగలగొట్టి బంగారం వెండి ఎత్తుకెళ్లినారు మరియు నాలుగు రోజుల కిందటహా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలోని వాగు ఒడ్డున ఉన్న రామాలయం గుడిలో హుండీ పగలగొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లినారు ఆ తర్వాత రోజు మెట్ పల్లి మండలంలోని రామలచక్కపేట గ్రామం లోని శివాలయం,హా జగ్గాసాగర్ గ్రామంలోని రామాలయం, గంగమ్మహా దేవాలయం,హా ఆత్మనగర్హా గ్రామ%శీ% లోని మల్లన్న గుడి, హనుమాన్ గుడిలోహా తాళాలు పగలగొట్టి వెండి మరియు బంగారు వస్తువులుహా అలాగే హుండీలు పగలగొట్టి నగదును ఎత్తుకొని వెళ్ళినారు.వరుస దేవాలయాల దొంగతనాల దృష్ట్యాహా మెట్ పల్లి సీఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మెట్ పల్లి, మల్లాపూర్ ఎస్సై లు చిరంజీవి, నవీన్ కుమార్ లు రెండు టీములుగా ఏర్పడి నమ్మదగిన సమాచారం మేరకు దొంగతనాలకు పాల్పడుతున్న పై ముగ్గురు వ్యక్తులను ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టుకొని, వారి వద్ద నుండి నగదు 9000, ప్యాషన్ ప్రో మోటర్ సైకిల్ వెండి 14 తులలు, కొంకి ( తాళాలు పగల గొట్టడనికి) స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకోవడంలో చకచక్యం ప్రదర్శించిన కానిస్టేబుల్ కిరణ్,సంతోష్ లకు డిఎస్పీ రివార్డ్ లను ప్రకటించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళా

**- జనవరి 26వ తేదీ లోపు రుద్రంగి పోలీస్ స్టేషన్ల పరిదిలో పేరు నమోదు చేసుకోవాలి - రుద్రంగి ఎస్ఐ అశోక్**




రుద్రంగి, జనవరి 19,(ప్రజాకలం ప్రతినిధి) రుద్రంగి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత యువతి యువకులు డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో మెగా లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేసే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ చాలా ముఖ్యం అన్నారు. మండల పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో లైసెన్స్ మెళ, ఇన్సూరెన్స్ ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందని, డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల జనవరి 26వ తేదీ సాయంత్రం 5గంటల లోపు (ఎస్ఎస్సీ, అధార్ కార్డు, రెసిడెన్స్ ) తో మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పెరు నమోదు చేసుకోవాలని సూచించారు. జిలాల్లో వాహనాల తనిఖీ సమయంలో చాలా వరకు లైసెన్స్ లేక వాహనాదారులు పట్టుబడుతున్నారాని, అదే విధంగా రోడ్ ప్రమాదాల సమయంలోలైసెన్స్, ఇన్సూరెన్స్ లేని యెడల వారికి వచ్చే బెన్ఫిట్స్ వచ్చే అవకాశం ఉండదని, జిల్లాలో యువతి యువకులకు మెగా లైన్సెన్స్ మేళా నిర్వహించి లైసెన్స్,ఇన్సూరెన్స్అందజేయడం జరుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు



వనపర్తి జిల్లా ప్రతినిధి/జనవరి 19/ ప్రజా కలం న్యూస్: జిల్లా కేంద్రంలో ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ, నేటి ధాత్రి దినపత్రిక జిల్లా విలేకరి పోలిశెట్టి సురేష్ ల మాతృమూర్తి సులోచనమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీనియర్, జూనియర్ పాత్రికేయులు జయ ప్రకాష్, సాక్షి జిల్లా ఇంచార్జి. బోలెమోని రమేష్,ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి బి. లక్ష్మణ్, ఎన్ టీవీ వి . అంజి, 3టివి . అశోక్ రెడ్డి, అమ్మ న్యూస్. ఈశ్వర్, ప్రజా కలం.స్వామి, జై తెలంగాణ. రాము, ప్రజా పక్షం డివిజన్ ఇంచార్జి. ఆంజనేయులు, వై కె రమేష్ లు పరామర్శించారు. మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబానికి ఎల్లవేళలా జర్నలిస్టుల తరుపున అండగా ఉంటామని వెల్లడించారు...

## పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్.మధుమోహన్**

పెద్దపల్లి,జనవరి 19:(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 20,జనవరి 21న పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్.మధుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం 2024 లో భాగంగా జనవరి 20,21 తేదీలలో రెండు రోజులు పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ప్రజల నుండి ఓటర్ నమోదు కొరకు,సవరణలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కులేని వారందరూ ఓటర్ గా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకోగలరని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు నాగారం చెరువు పరిశీలన



రుద్రంగి, జనవరి 19,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువును ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. కాగా గురువారం రుద్రంగి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి కోసం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రుద్రంగి రైతులు గ్రామంలోని నాగారం చెరువు లీక్ అవుతున్న విషయాన్ని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ప్రభుత్వ విప్ వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం స్థానిక రైతులతో కలిసి నాగారం చెరువును పరిశీలించి మరమ్మత్తు గల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు గ్రామ రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

కాల్వ శ్రీరాంపూర్,జనవరి19:(ప్రజా కలం ప్రతినిధి) గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు అన్నారు.మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మన ఊరు మనబడి ఎమ్.ఓ.ఎమ్.బి,నిధుల ద్వారా మంజూరైన రూ.21.86 తో పాటు 6,82 లక్షల గల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు తో కలిసి ప్రారంభించి, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు.అనంతరం ఆరేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్, నీధుల నుండి మంజూరైన రూ.20 లక్షల గల నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటీ సంపత్,జడ్పీటిసి వంగర తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,ఎంఈఓ రాజయ్య,సర్పంచులు అరెల్లి సుజాత-రమేష్ గౌడ్,దేవేందర్ రావు, ఎంపీటీసీ రావి సదానందం,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.





# బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తా

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా రాజ నర్సయ్య




పెద్దపల్లి,జనవరి 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజ నర్సయ్య నియాకమయ్యారు.తన నియామకానికి సహకరించిన జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి, నియోజక వర్గ ఇంచార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో గొట్టె రాజు,మొలుమూరి చంద్రశేఖర్,తోట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ స్థానంలో వివేక్ పోటీచేయడం సిగ్గుచేటు

## - పార్లమెంటు టికెట్ స్థానికులకే కేటాయించాలి
## - మాదిగ ఐఖ్య వేదిక నాయకుల డిమాండ్



పెద్దపల్లి,జనవరి19(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని బిజెపి,కాంగ్రెస్,బీఆర్ఎస్,తదితర పార్టీలు స్థానిక నేతకే కేటాయించాలని మాదిగ ఐఖ్య వేధిక నాయకులు కాంపెల్లి ప్రభాకర్,పల్లె సదానందం,కల్వల మల్లేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత సంపద కలిగిన నాయకుల్లో ఒక్కడైన వివేక్ వెంకటస్వామి జనరల్ స్థానం నుండి కాకుండా,రిజర్వేషన్ సీటుపై పోటీ చేయడం సిగ్గుచేటని విమర్శించారు.బెల్లంపల్లి నియోజకవర్గం నుండి తన సోదరుడిని గెలిపించుకున్న వివేక్, పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో తన కొడుకును గెలిపించుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు.మాల సామాజిక వర్గానికి చెందిన వివేక్ అగ్రకులాల మాదిరిగా అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అనుభవించడం అతని విజ్ఞతకే వదిలివేస్తున్నామని దుయ్యబట్టారు.పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో మాదిగేతరులు,స్థానికేతరులు ఎవరు పోటి చేసినా ఓడిస్తామని స్పష్టం చేశారు.దీనికోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు ప్రకటించారు.

# సిపిఐ నేతకే ఎంపీ టికెట్ కేటాయించాలి

## - సిపిఐ మండల కార్యదర్శి కొడం స్వామి



ఓదెల,జనవరి19:(ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ సిపిఐ నేతకే కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ,సిపిఐ పార్టీ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీ కే టికెట్ కేటాయించాలని పెద్దపల్లి స్థానికుడైన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంకు కేటాయించాలన్నారు.సిపిఐ కేంద్ర,రాష్ట్ర కార్యవర్గం చొరవ తీసుకొని నిరుపేదల పక్షపాతి అయిన తాండ్ర సదానందం కు టికెట్ కేటాయించాలాని కోరారు.ఈ పత్రిక సమావేశంలో సిపిఐ ఓదెల గ్రామ శాఖ అధ్యక్షుడు సూత్రాలు స్వామి,పసేడ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 21న అంబేడ్కర్ యువజన సంఘ సమావేశం

పెద్దపల్లి,జనవరి19(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఈనెల 21న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య తెలిపారు.పెద్దపల్లిలోని నందన గార్డెన్లో ఉదయం 10 గంటలకు



సమావేశం ప్రారంభమవుతుందని వారు తెలిపారు.జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, సంఘాన్ని గ్రామస్థాయిలో నిర్మాణం చేయడం వంటి అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు. 14 మండలాలు,మూడు మున్సిపాలిటీలు,ఒక కార్పొరేషన్లో కమిటీ నిర్మాణం చేసి,భారీ బహిరంగ సభ చేపట్టేందుకు ప్రణాళికలు రచించనున్నట్లు వారు తెలిపారు.

**నూతన ఎమ్మెల్యేలకు,ఎస్సీ కమిషన్ సభ్యులకు సన్మానం...** ఇటీవల పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన చింతకుంట విజయరమణ రావు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లను సత్కరించేందుకుగాను సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ విప్ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే,ఆరెపల్లి మోహన్,ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు,డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతారి రాయమల్లు,ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

# పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

## - పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



మెట్‌పల్లి : (కోరుట్ల) జనవరి 19 : కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను,ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల,కథలాపూర్,మేడిపల్లిమండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్ ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సమావేశమై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లకు పోస్ట్ కార్డులపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రిని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు.ఆ తర్వాత పెన్షనర్స్ ర్యాలీగా పోస్ట్ అఫీసుకు వెళ్లి పోస్టల్ డబ్బాలో పోస్ట్ కార్డులు వేశారు.,2024-2025 కేంద్ర బడ్జెట్ 2024 ఫిబ్రవరి 1 న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న దృష్ట్యా ప్రత్యేకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు రిజిస్టర్ పోస్టుద్వారా పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని లేఖలు పంపారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత ఏడు ఏళ్లుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోకుండా ఉండడం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 1 న కేంద్రం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ లో పెన్షనర్ల ఆదాయపు పన్ను రద్దుకు ఎలాంటి నిర్ణయం తీసుకొని పక్షంలో వచ్చే ఫిబ్రవరి 2024 చివరి వారంలో మళ్లీ ఢిల్లీ వెళ్లి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ధర్నాలు చేసి రాష్ట్ర ఎంపీలను,కేంద్ర మంత్రులను కలిసి తమ డిమాండ్ ను పార్లమెంట్ లో వినిపించాలని కోరుతామన్నారు. 35 ఏళ్లుగా ప్రభుత్వంకు,ప్రజలకు సేవలందించిన పెన్షనర్స్ కు ఇచ్చే గౌరవభృతి పై ఆదాయపు పన్ను వసూలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటెడి రాజ్ మోహన్,కోశాధికారి నల్లాల లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షుడు సైఫోద్దీన్, నాయకులు చిలుక గంగారాం, టి.స్వామి, లక్ష్మీకాంతం,,మల్కయ్య,టి.రాజయ్య,గోపాల్ ,శ్రీరాములు,సాధిక్అలీ,నారాయణ,,కోరుట్ల,మెట్ పల్లి,డివిజన్ ల, కోరుట్ల,మేడి పల్లి,కథలపూర్ మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి



కమాన్ పూర్,జనవరి19:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ పి డి సి ఎల్.సి,ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు.బుధవారం పెద్దపల్లి లోని రాగాపూర్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అధికారులతో సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో డైరక్టర్ (ఆపరేషన్)పి.మోహన్ రెడ్డి గణపతి డైరక్టర్ (కమర్షియల్) సంధ్యారాణి పెద్దపల్లి సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మలు కాలిపోకుండా ముందు జాగ్రత్తల తీసుకోవాలని,33 కె.వి మరియు11కెవి ఫీడర్లలో అంతరాయాలు తగ్గించాలని,వినియోగదారులతో సత్సంబందాలను మెరుగు పరుచుకోవాలని,ఏ సమస్యమైనా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఇంజనీర్లు,స్టాఫ్ అని బేదాభిప్రాయాలు లేకుండా అందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేసి మన ఎన్ పి డి సి ఎల్ అభివృద్ధి పదంలో వచ్చేటట్లు కృషి చేయాలని,ఇంజనీర్లు,స్టాఫ్ అందరు వినియోగదారులకు అందుబాటలో ఉండి. వారి సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకోని వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఎస్సీ,ఎస్టి వినియోగదారులు తమ కుల ధృవీకరణ పత్రములు,వారు తమ దగ్గర ఉన్న వారు ఏయి ఆపరేషన్ ఆఫీసులో అందచేసి, ప్రభుత్వం నుండి అంటే 101 యూనిట్లు రాయితీలను పొందాలని సి అండ్ ఎం డి కోరారు.ప్రస్తుత ప్రభుత్వం అంద చేయబోయే గృహజ్యోతి క్రింద వినియోగదారునికి 200 యూనిట్లు రాయితీ పథకానికి కరంటు కనెక్షన్ లేనివారు వెంటనే మీసేవలో రిజిస్టర్ చేసి దాని రాయితీలను పొందాలని కోరారు.బిల్ ఆగిపోయిన సర్వీసులకు కొంత బాగం చెల్లించిన,మిగిలిన వారికి కొత్త సర్వీసులు ఇవ్వబడతాయని వినియోగదారులు అందరూ ఈ సదుపాయమును వినియోగించుకోవాలని సిఎండి తెలియజేశారు.వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్ వీరకు పనిజేయాల్సిన పోగిలి పోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని,వ్యవసాయ కనెక్షన్ కావల్సినవారు తమ అప్లికేషన్లను రిజిష్టర్ చేసుకోవాలని, విద్యుడ సంస్థ త్వరితగతిన ఇవ్వడానికి కృషి చేస్తుందని తెలియజేశారు.వినియోగదారులు తాము విద్యుత సంస్థకు చెల్లించవలసిన బకాయిలను త్వరితగతిన చెల్లించి,సంస్థ పురోగవృద్ధికి తోడ్పడగలరని కోరారు.ఈ సమావేశంలో విద్యుత్ సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు.

# జనవరి 20లోపు గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు సమర్పించాలి

## - కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్

పెద్దపల్లి,జనవరి19:(ప్రజా కలం ప్రతినిధి)స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు జనవరి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1,2,3,4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణనిస్తున్నామని,ఆసక్తి గల అభ్యర్థులు bcstudycircle.cgg.gov.inవెబ్ సైట్ నందు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్,పెద్దపల్లి,జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షలకు మించరాదని,దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ,ఇంటర్,డిగ్రీ,లేటెస్ట్ కుల,ఆదాయ ధ్రువపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలను ఆన్లైన్ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్,డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని,మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 -2268686 లో,బీ.సి.స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వెళ్లల్లో సంప్రదించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో కోరారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన..




ఇబ్రహీంపట్నం జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం లోని ఏర్ధండి గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఇబ్రహీంపట్నం యస్ ఐ ఉమాసాగర్ , అధ్యక్షుడు నోముల రంజిత్ రెడ్డి లు లయన్స్ క్లబ్ డివిజన్ చైర్మన్ శివ శ్రీనివాస్, జోనల్ చైర్మన్ గంగుల మురళి తో కలిసి ప్రారంభించారు. రేకుర్తి కంటి హాసుపత్రి వైద్యులు ప్రభాకర్ 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.అందులో 35 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించడం జరిగింది వీరిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక బస్సులో ఆపరేషన్ కి తరలించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెడ లక్షణ,లయన్స్ క్లబ్ సెక్రటరీ రెబ్బటి రాజశేఖర్,మాజీ అధ్యక్షులు ఏలేటి చిన్నారెడ్డి,సభ్యులు జేడీ సుమన్,నాంపల్లి రమేష్,బోనాగిరి భూమేశ్,బొమ్మెన గణేష్,అలిశెట్టి మోహన్,పడాల రాజేందర్,నాయకులు కల్లేడ గంగాధర్, ఉప సర్పంచ్ బట్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లిలో ఘనంగా బోనాలు

మెట్ పల్లి, జనవరి 19(ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు మహాలక్ష్మి అమ్మవారు పండుగ ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు బోనాలతో వెళ్లి అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. వన భోజనాలు చేశారు. అమ్మవారి వన భోజనాలకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖరరావు,మున్సిపల్ కమిషనర్జగదీశ్వర్గౌడ్, కార్మికులతో వనభోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల మున్సిపల్ కార్మికులు అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్,అంగడి పురుషోత్తం, సంజీవ్, ఉన్నత అధికారులు కార్మికులు పాల్గొన్నారు



# విద్యార్థుల సమగ్రాభివృద్ధి దిశగా ఆదర్శ పాఠశాలలు కట్టుదిట్టంగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టి.ఎల్.ఎం. ద్వారా బోధించాలి
## ప్రతి పాఠ్యాంశాన్ని అత్యుత్తమ బోధన విధానాలతో బోధించాలి - వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
## - జనవరి చివరి నాటికి పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కల్గించే కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించాలి
## - ఆదర్శ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్


పెద్దపల్లి,జనవరి19:జిల్లాలో ఎంపిక చేసిన ఐదు ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తొలిమెట్టు,ఉన్నతి,10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై సంబంధిత ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఐదు పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి,వాటిలో విద్యార్థులు సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆదర్శ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్,కిటికీలకు మెష్, ఫ్యాన్,లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలలకు రెగ్యులర్ గా గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసుకోవాలని,పాఠశాలలకు పిల్లలను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు.వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తులచే పిల్లలను ప్రేరేపించేలా తరగతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు చెడు మార్గాల వైపు మర్లకుండా జాగ్రత్త వహించాలని,వారి కుటుంబంలో,సమాజంలో ఉండే దుష్ప్రభావం విద్యార్థులపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.గ్రామంలోని పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,ఇతర సౌకర్యాలు అందరికీ తెలిసేలా చేయాలని కలెక్టర్ అన్నారు.పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం జిల్లాలో ఉన్న ఎన్టిపిసి,నీటి పారుదల ప్రాజెక్టులు, మొదలగు విజ్ఞాన పర్యటనలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తే దానికి అవసరమైన సంపూర్ణ సహా సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో కనీస విద్యాప్రమాణాలు అందించే దిశగా



చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మంచి ఫలితాలు అందిస్తుందని,జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలు మెరుగు పరిచేందుకు మరింత విస్తృతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పాఠ్యాంశాలు,తెలుగు,ఆంగ్లంలో చదవడం,రాయడం,బేసిక్స్,గణితం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి బెస్ట్ టిఎల్ఎం ద్వారా బోధించాలని అన్నారు.తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగాగమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు,దానిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని,ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చదవడం,రాయడంలో ఇబ్బందులు ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు వెనుక బడి ఉన్న పాఠ్యాంశాలపై లెర్నింగ్ వీడియోలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు జనవరి చివరి నాటికి కౌన్సెలింగ్ తరగతులు పూర్తి చేయాలని అన్నారు.విద్యార్థులకు ముఖ్యమైన పాఠ్యాంశాలను రెండు,మూడు సార్లు బోధించాలని,సదరు పాఠ్యాంశాలను విద్యార్థులు అధికంగా ప్రాక్టీస్ చేసే విధంగా చూడాలని,విద్యార్థులకు రాయడం అధికంగా అలవాటు చేయాలని అన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,10వ తరగతి విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని,విద్యార్థుల ఇంటికి ఉదయం, సాయంత్రం ఫోన్ చేసి వారు ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ లో పాల్గొనండి




## జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జనవరి 19 ( ప్రజా కలం ).. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దే నేపథ్యంలో ఎకో వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా "ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్" కార్యక్రమాన్ని జనవరి 21వ తేదీన ఉదయం 8 గంటలకు పోర్ట్ స్టేడియంలో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్స్ నందు రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుచున్నదని ఆసక్తి కల ఔత్సాహిక చిత్రకారులు జివిఎంసి ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొని నగదు బహుమతులను గెలుపొందగలరని జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విశాఖ నగరంలో ప్రజలు అందరూ ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో జీరో ప్లాస్టిక్, ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు అంశాల నందు అవగాహన కలిగి విశాఖ నగర అభివృద్ధికి సహకరించినట్లయితే మన నగరం పర్యావరణహితమైన పరిపూర్ణ విశాఖ నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు.



ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రజల అవగాహనకు స్వచ్ఛంద సంస్థలను చైతన్య పరుస్తూ ఎకో వైజాగ్ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు జీవీఎంసీ నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా జనవరి 21 ఆదివారం ఉదయం 8 గంటలకు నేషనల్ హైవేకు సమీపాన పోర్ట్ స్టేడియంలో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్స్ నందు ఎకో వైజాగ్ మెగా ఆర్ట్స్ కాంటెస్ట్ ను రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో జివిఎంసి నిర్వహించడం జరుగుచున్నదని, ఈ కాంటెస్ట్ లో 15 సం ల వయసు లోపు వారు జూనియర్ గ్రూప్ లో, 15 సంవత్సరాల పైబడిన వారు సీనియర్ గ్రూప్ లో పాల్గొనవచ్చని, సీనియర్ గ్రూప్ నందు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 25, 15, 10 వేల రూపాయల నగదును, జూనియర్ గ్రూప్ నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 15,10,7 వేల రూపాయల నగదును మరియు రెండు గ్రూపులలో 50 మందిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

కావున చిత్రలేఖనంపై ఆసక్తి కల ఔత్సాహికులు వారి సృజనాత్మకతను వెలికి తీసి, ఎకో వైజాగ్ కు సంబంధించిన అంశాలను జోడిస్తూ అద్భుతమైన చిత్రాలను వేసి ఎకో వైజాగ్ అభివృద్ధికి సహకరించుటకు జనవరి 20వ తేదీలోగా ఉచితంగా పేర్లను నమోదు చేసుకొని ఈ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొనాలని, పేర్లను నమోదు చేసుకునేందుకు సూచించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకోవచ్చని, వివరాల కొరకు జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను 9000086861 / 8555058575 మొబైల్ నెంబర్ల నందు సంప్రదించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

# జగనన్న సురక్ష రెండవ దశ ప్రారంభం

## జగన్ సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుండాల ఎంపిటిసి



ఎటపాక జనవరి 19: అల్లూరి సీతారామ రాజు జిల్లా, ఎటపాక మండలం పరిధి లో గుండాల గ్రామ సచివాలయు పరిధిలో వినవల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో స్థానిక సర్పంచ్ గుండి సీతా లక్ష్మి ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, జగనన్న సురక్ష రెండో విడత ప్రోగ్రాంకు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . అనంతరం గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పట్టణాలకే పరిమితమైనటువంటి వైద్యాన్ని, వై ఎస్ ఆర్ ప్రభుత్వం , 108, 104, ద్వారా వైద్యాన్ని అందించడమే కాకుండా, ఏఎన్ఎంలు మెడికల్ సిబ్బంది నేరుగా ఇంటికి వెళ్లి, వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రెండవ దశ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఉప సర్పంచ్,తోట శశి కుమార్, కన్వీనర్, ఎర్రగోళ్ల నరసింహారావు, చింతూరు ఏరియా హాస్పిటల్ సూపర్ డెంట్ , డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ ప్రత్యూష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విష్ణు ప్రియ, డాక్టర్ సాయి, పి హెచ్ ఎన్, అరుంధతి, హెచ్.వీ సీత, సి హెచ్ ఓ, లక్ష్మి, ఏఎన్ఎమ్ జయ, సచివాలయ సెక్రట రీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమం పలువురు అభినందనలు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, కొత్తూరు నారాయణపురం అనే ఒక కుగ్రామం..పూర్తిగా 100% గిరిజన ఆదివాసి తెగ నివాస గ్రామం. అటు తెలంగాణ రాష్ట్రానికి ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరిహద్దు గ్రామం. గ్రామస్తులు నిత్యావసర రాకపోకలకు, ఉద్యోగస్థులు వారి ఉద్యోగ రీత్యా, చిన్న సన్నకారు రైతులు వాణిజ్య వ్యాపార ఎగుమతులు దిగుమతులు అవసర నిమిత్తం తెలంగాణ రాష్ట్రము భద్రాచలం పట్టణానికి రాకపోకలు జరుగుతుంటాయి. కొత్తూరు నారాయణపురం నుండి భద్రాచలం పట్టణంనకు వెళ్ళుటకు రోడ్ కు ఇరువైపులా కంప చెట్లు, వావిల్లా చెట్లు ఎపుగా పెరిగి ఉండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో రాకపోకలు ఇబ్బంది కరంగా మారడంతో ఇది గమనించిన కొత్తూరు నారాయణపురం గ్రామానికి చెందిన ఉద్యోగస్థులు అందరూ కలిసి రోడ్ కు ఇరువైపులా ఉన్నా కంప చెట్లు, వావిల్లా చెట్లు స్వచ్ఛందంగా మనమే తొలగిస్తే బాగుంటుంది అని ఒక నిర్ణయానికి వచ్చి గ్రామ యువకులతో ఉద్యోగస్థులు కలిసి కంప చెట్లు తొలగించడం జరిగింది. దీంతో బాటసారులు, వాహన దారులకు ఊరట లభించింది. కొత్తూరు నారాయణ పురం నుండి గుండాల కాలనీ వరకు మరియు కొత్తూరు నారాయణ పురం నుండి ఎర్రబోరు వరకు కంప చెట్లు తొలగించడం జరిగింది. పలువురు వాహన దారులు, గ్రామస్తులు, రైతులు గ్రామ యువతను, ఉద్యోగస్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్థులు సరియం రాజులు ఏం.ఇ.వో (ఎటపాక), శ్రీశైలం హెచ్.ఏం(గొరిదేవిపేట), పాయం లక్ష్మణ్ (పి.ఇ.టీ), ఉబ్బా ఏడుకొండలు (స్కూల్ అసిస్టెంట్ ), ఇర్ప అంజి (పోస్టల్ డిపార్ట్మెంట్), యూత్ సభ్యులు సోయం శ్రీను, సీసం ఏడుకొండలు, ఇర్పా సందీప్, పాయం సాంబశివరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం పెట్టినంత మాత్రాన

# దళితులను మభ్యపెట్టలేవు

## వైసిపి పై పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు హాట్ కామెంట్స్.



విశాఖ, గోపాలపట్నం జనవరి 19, ( ప్రజా కలం).. అంబేడ్కర్ విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేవు జగన్ రెడ్డని పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు ( గణబాబు ) ఘాటుగా అండిపడ్డారు. గోపాలపట్నం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా జగన్ పై మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో దళితులుపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని 188 మంది దళితుల్ని హత్య చేశారన్నారు. దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్ రెడ్డి పాలనలో వారానికి 4 గురు దళితులు హత్యలకు, 6 గురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి 3 ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని మండిపడ్డారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని అన్నారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశావని, దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేడ్కర్ పేరు తొలగించి, జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేడ్కర్ను అవమాపరిచావన్నారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టావని అలాగే వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశావని, 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవాకార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ చెల్లమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదని, 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారని, కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను, అయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారని అన్నారు. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారు. నీ సైకో పాలనలో దళితులపై దాడి జరగని రోజు లేదు. 2020 డిసెంబర్ లో సి. ఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై హత్యాచారం చేసి హత్య చేస్తే నిందుతులను నేటి వరకు అరెస్టు చేయలేదు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(NCRB) స్పష్టం చేసింది. 2019–22 మధ్య కాలంలో ఎస్సీ, ఎస్టీ మహిళలపై 1294 నేరాలు జరగ్గా... అందులో 834 (65%)లైంగిక దాడులేనని సి.ఎం సొంత నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం, అంకాలమ్మ గూడూరులో దళితుడైన జంజాల కృష్ణయ్యను ఉత్తమారెడ్డి అతి కిరాతకంగా హత్య చేశాడు. ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, రావివారిపాలెంలో దళిత స్త్రీ హనుమాయమ్మను వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి చంపాడు. కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డా. అచ్చెన్న కులం పేరుతో వేధించి హత మార్చారు. కావలి కరుణాకర్అనే దళిత యువకుడిని వైసీపీ నేతలు కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, సురేశ్ రెడ్డి వేధింపులతో ఆత్మహత్య పాల్పడేలా చేశారు, వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంనుఅతి దారుణంగా హతమార్చారు. కరోనా కిట్లు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ రెక్కలు విరిచి నడిరోడ్డుపై అవమానించారు. మానసికంగా వేధించి చంపారు. మాస్కు పెట్టుకోలేదని చీరాల థామస్ పేటకు చెందిన దళిత యువకుడు కిరణ్ ను పోలీసులు కొట్టి చంపారు.

మెజిస్ట్రేట్ రామకృష్ణ పై దాడి చేశారు. మెజిస్ట్రేట్ రామకృష్ణ సోదరుడు రామచంద్ర పై దాడి చేసారు. పులివెందుల నాగమ్మకు న్యాయం చేయాలని పోరాడిన ఎం. ఎస్ రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత గార్లపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలంలో వైకాపాకు చెందిన నూతన్ నాయుడు, అతని భార్య కలిసి దళిత యువకుడు పర్రి శ్రీకాంతను ఇనుప కడ్డీలతో కొట్టి శిరోముండనం చేశారు. వ్యక్తులపై, వ్యవస్థలపై దాడి చేయడమే వైసీపీ ప్రభుత్వ విధానం. ఆకు రౌడీల నుంచి ఆర్థిక నేరగాళ్ల వరకు అంతా వైసీపీలోనే ఉన్నారు. తమ అక్రమాలు, అరాచకాలకు సహకరించని వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని గణబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో నరవ అనుష, శ్రీ కుమార్ లు పాల్గొన్నారు.

# కులగణన ప్రక్రియను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



విశాఖపట్టణం, జనవరి 19 (ప్రజా కలం).. కులాలవారీ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకోవటం, సముచిత విధాన నిర్ణయాలు ప్రవేశపెట్టే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రక్రియలో భాగంగా జిల్లాలో శుక్రవారం చేపట్టిన సర్వే చురుగ్గా సాగింది. విశాఖపట్టణం జిల్లా పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆయా సచివాలయ సిబ్బంది, ఇతర విభాగాల ఉద్యోగులు భాగస్వామ్యమై డిజిటల్ మోడ్ విధానంలో ప్రజల నుంచి వివరాలు సేకరించారు. కులగణన ప్రక్రియను జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పర్యవేక్షించారు. స్థానిక పందిమెట్ట ప్రాంతంలో దసపల్లా హిల్స్ సచివాలయ పరిధిలో జరిగిన సర్వేను పరిశీలించిన ఆయన డిజిటల్ రూపంలో వివరాలను సేకరించే తీరును గమనించి పలు సూచనలు చేశారు. ప్రక్రియను సమర్ధవంతంగా సజావుగా నిర్వహించాలని పక్కా వివరాలను సేకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందితో పాటు పలు గృహాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ స్థానిక ప్రజలతో మాట్లాడారు. పర్యటనలో ఆయన వెంట జోనల్ కమిషనర్ శివప్రసాద్, డీఎల్డీవో పూర్ణిమాదేవి, ఇతర ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# అక్రమ నిర్మాణానికి రెవెన్యు శాఖ కొమ్ము...?

## ప్రభుత్వ భూములే టార్గెట్ గా కోట్ల రూపాయల వ్యాపారం..?

## భారీగా ముట్టిన లంచాల మూటలకు రెవెన్యూ శాఖ గప్ చుప్..?- జేసీ గారు వీటిపై దృష్టి పెట్టండి.

పెందుర్తి, జనవరి 19, (ప్రజా కలం).. పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ప్రభుత్వ భూములే టార్గెట్ గా కొందరు చోటా మోటా కాంట్రాక్టర్లు రెవెన్యూ శాఖను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. తాజాగా వేపగుంట సర్వే నంబరు 26 లొ జరుగుతున్న అక్రమ, అనధికార నిర్మాణాలు ఇందుకు ఉదాహరణ. దీనిపై సంబంధిత సచివాలయం రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా దున్నపోతుమీద వాన పడ్డట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. సంబంధిత నిర్మాణ దారులు రెవెన్యూ అధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పడంతో వాటిపై చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణాల పై జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ దృష్టి పెట్టి తగిన చర్యలు



తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# విశాఖ శారదాపీఠం

## వార్షికోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

పెందుర్తి, జనవరి 19, (ప్రజా కలం).. విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శుక్రవారం ఢిల్లీలో పలువురు ప్రముఖులను కలిసారు. ఫిబ్రవరి 15వ



తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న పీఠం వార్షికోత్సవాలకు ఆహ్వానించారు. కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్ధిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరాడ్, హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని ప్రసాదాన్ని అందించారు.





## జాతీయ స్థాయి అర్హత పరీక్షలో మండల యువకుడి ప్రతిభ

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 19.



జాతీయస్థాయిలో ప్రతియేట యూజీసీ ఏంటిఎ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ లో మండల యువకుడు చెన్న రాజు అర్హత సాధించాడు. కాకతీయ యూనివర్సిటీలో ఎమ్ ఏ తెలుగు అభ్యసించిన శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. దేశములో వివిధ యూనివర్సిటీలకు చెందిన పీజీ స్థాయి విద్యార్థులు పోటీపడే ఈ అర్హత పరీక్షలో అర్హత సాధించడం ద్వారా పీహెచ్డీ అడ్మిషన్ పొందడం, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి అర్హులవుతారు. కాగా మండలానికి చెందిన యువకుడు జాతీయ స్థాయి అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పట్ల మండల ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు చెన్న రాజుకి అభినందనలు తెలిపారు.

## ఓటమిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష నేతల అసత్య ప్రచారం

### - కావాల్సినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంది

ఎల్లారెడ్డి జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి : ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదుర్కొన్న ఓటమిని జీర్ణించుకోలేకే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం



పై అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణలు ఆరోపించారు. ఈ మేరకు వారు శుక్రవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలో కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతులకు యూరియా కొరత ఉందని అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం తగదు అన్నారు. రైతులకు కావలసినంత యూరియా సొసైటీలలో నిల్వ ఉందని వారు తెలిపారు. మండలంలోని ఏ సొసైటీలో కూడా యూరియా కొరత లేదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇకనైనా తమ అసత్య ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. వారి వెంట సొసైటీ సీఈఓ విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు శంకర్, తదితరులున్నారు.

## బీజేపీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులు కలిసిన గజ్వేల్ నాయకులు

గజ్వేల్:19 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన గంగాడి మోహన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా



కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో గజ్వేల్ లో పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గ్రామ స్థాయిలో నుండి పార్టీ బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, మండల అద్యక్షులు పంజల అశోక్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు మర్కంటి ఎగొండ, యువమోర్చ మండల అద్యక్షులు నవీన్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద సాయి గౌడ్, నాయకులు లింగం, మధు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ దవాఖానల అభివృద్ధికై వినతి - జగదీశ్వర్ గౌడ్

కూకట్ పల్లి, జనవరి 19, ప్రజా కలం ప్రతినిధి:

ప్రజలకు మెరుగైన వైద్యం అందేవిధంగా ప్రభుత్వ దవాఖానల అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్. శుక్రవారం సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలోని ప్రభుత్వ దావఖానల పనితీరు మెరుగుపడేలా చూడాలని కోరానని తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారా ప్రజా



సమస్యల పరిష్కారానికి ముందడుగు పడిందని ముమ్ముందు అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు.

# మీడియా అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్టులకు కేటాయించాలి

### - అక్రిడిటేషన్ కమిటీలో దళిత జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించాలి

### - గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించింది

### - డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన దళిత జర్నలిస్టుల రాష్ట్ర ప్రతినిధుల బృందం



దౌల్తాబాద్ / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 19.

దళిత జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పించాలని, గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించిందని, ప్రెస్ అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్టులకు ఇవ్వాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ (ప్రగతి భవన్) లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించిన అనంతరం, దళిత జర్నలిస్టుల ఫోరం డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

సానుకూలంగా స్పందించిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులను విస్మరించారని, మన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఫిబ్రవరిలో దళిత జర్నలిస్టుల ఫోరం తరఫున, దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా శాఖల చైర్మన్లు, ముఖ్య ప్రజాప్రతినిధులకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆత్మీయ సన్మానం ఉంటుందని అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్టంలో ఉన్న దళిత జర్నలిస్టలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని కూడా ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, జగత్ ప్రకాష్, రత్న కుమార్, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి.యాదగిరి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆలనా పాలనాలో అంగన్వాడీ సేవలు అభినందనీయం

### - కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 19:

చిన్నారుల ఆలనా, పాలనాలో అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం మార్చినందున ఉత్తర్వులు ప్రతులు అందచేయు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని భాద్యతలను అంగన్వాడీ సిబ్బంది ఎంతో నేర్పుతో, ఓపిగా చేస్తుంటారని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే చాలా బాధ్యతాయుత పోస్టుల్లో ఉన్నారని చెప్పారు. 3 నెలల నుండి 6 సంవత్సరాలున్న వయస్సున్న చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంటారని, బాల్యం నుండే సంస్కారం నేర్పే బాధ్యతలు అంగన్వాడీ సిబ్బంది తీసుకున్నారని చెప్పారు. ఎంతో ఓర్పుతో చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని అందిస్తు తల్లిదండ్రులు, ఉపాద్యాయుల పాత్ర పోషిస్తున్నారని అన్ని బాధ్యతలు మీపై ఉన్నాయని చెప్పారు. గర్భిణిల స్థాయి నుండి బాలింతల వరకు మీ సేవలు ఎంతో విలువైనవని చెప్పారు. మీరు సంతోషంగా ఉంటేనే సమాజం బాగువడుతుందని చెప్పారు. చిన్నారులను బావి, భారతపౌరులుగా తీర్చిదిద్దే గురుతర భాద్యత మీపై ఉందని, సంఘటితంగా మనందరం ముందుకుపోవాలని చెప్పారు. వేతన పెంపుదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మిని నుండి ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా ఏర్పాటు కావడం వల్ల టీచర్లకు సహాయకులు సైతం ఉంటారని చెప్పారు. ఆడపిల్లలు సరస్వతి, మహాలక్ష్మి, గృహాలక్ష్మి తదితర దేవతామూర్తులని, మహిళ సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గర్భిణి నుండి ప్రసవం వరకు అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని చెప్పారు. జిల్లాలోని 626 మిని అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా ప్రీ స్కూల్, పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు ద్వారా గర్భిణిలు, బాలింతలకు అలాగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తు ఆరోగ్యవంతమైన సమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో తాను వైద్యునిగా పనిచేసిన అనుభవం ఉందని, అట్టి ప్రాంతాల్లో ప్రజలు రక్తహీనతతో భాదపడుతుంటారని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలు ద్వారా పోషకాహారం అందిస్తుండటంతో ఆరోగ్యం మెరుగుపడినట్లు చెప్పారు. మాతా శిశు మరణాల నియంత్రణలో అంగన్వాడీ సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయమని చెప్పారు. గర్భిణి నుండే మహిళల ఆరోగ్య పరిరక్షణకు, రక్తహీనత నిర్మూనకు ఎనలేని సేవలు అందిస్తున్నారని చెప్పారు. మిని అంగన్వాడీలను అప్గ్రేడ్ చేయడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా పెరుగుతాయని, మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందించారు. మారు మూల గ్రామాలున్న మన జిల్లా ప్రజలకు అంగన్వాడీ సిబ్బంది సేవలు చాలా అవసరమని, మరింత ఉత్సాహంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మిని అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ఉత్తర్వుల ప్రతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డాక్టర్ రాంబాబు, మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై

# ఉక్కుపాదం మోపాలి

### సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజాకలం పినపాక నియోజకవర్గ ప్రతినిధి జనవరి 19:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి, పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్.. మధ్యలో మరోటి!




దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవల సలార్ పార్ట్ వన్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. KGF తర్వాత అదే తరహాలో క్రియేట్ చేసిన మ్యాజిక్ బాక్సాఫీస్ వద్ద మంచి లాభాలను అందించింది. అయితే ప్రశాంత్ నీల్ తర్వాత ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్ తో చేయాలని మొదట ప్రణాళిక రచించుకున్నాడు. అంతేకాకుండా కేజీఎఫ్ పార్ట్ 3 కూడా ఉంటుంది అని ఇదివరకే ఒక హింట్ అయితే ఇచ్చాడు.. ఇక జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్టుకు సంబంధించిన కథ కూడా దాదాపు ఫైనల్ అయినట్లుగా తెలుస్తోంది. పూర్తి స్థాయిలో స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్న తర్వాత దర్శకుడు షూటింగ్ మొదలుపెట్టాలని అనుకుంటున్నాడు. అయితే ఈ ప్రాజెక్టు మాత్రం ఇప్పట్లో మొదలు కాకపోవచ్చు అని కూడా తెలుస్తోంది. అందుకు కారణం సలార్ ఫస్ట్ పార్ట్ భారీ స్థాయిలో కలెక్షన్స్ అందుకోవడమే. అదే ఊపులో సెకండ్ పార్ట్ కూడా వీలైనంత తొందరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అని ప్రశాంత్ నీల్ ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభాస్ కూడా ప్రశాంత్ తో సినిమా పూర్తి చేయడానికి డేట్స్ కూడా ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక సలార్ 2 ప్రాజెక్టు పట్టాలు ఎక్కితే మాత్రం కనీసం ఏడాది సమయం పట్టవచ్చు. దీని వల్ల జూనియర్ ఎన్టీఆర్ తో చేయాల్సిన ప్రాజెక్టు స్టార్ట్ అవ్వడానికి ఇంకాస్త ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమాతో షూటింగ్ తో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా కూడా రెండు భాగాలుగా రాబోతోంది. అలాగే బాలీవుడ్ వార్ 2 సినిమాలో కూడా ఎన్టీఆర్ ఒక పవర్ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఈ ప్రాజెక్టులతో తారక్ కూడా బిజీగా ఉన్నాడు కాబట్టి దర్శకుడు ప్రశాంత్ ముందుగా సలార్ 2 పూర్తి చేసి ఆ తర్వాత ఎన్టీఆర్ ప్రాజెక్టును సెట్స్ పైకి తీసుకువచ్చే అవకాశం ఉందట. ఇక ఆ తర్వాత యశ్ కెజిఎఫ్ పార్ట్ 3 లో స్టార్ట్ చేసే అవకాశం ఉంది. ప్రశాంత్ నీల్ లిస్టులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా ఉన్నాడు. మరి అతనితో సినిమాను ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి.

# ఆల్ టైమ్ సంక్రాంతి బాక్సాఫీస్.. నెంబర్ వన్ ఛాన్స్




టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'హనుమాన్' మూవీ ప్రస్తుతం ఇండియన్ బాక్సాఫీస్ ని షేక్ చేస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రూ. 115పైగా కోట్లు వసూళ్లు చేసింది. ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ సినిమా ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. ఇక నార్త్ లో అయితే హనుమాన్ మ్యానియా మాములుగా లేదు. హిందీ ఆడియన్స్ సినిమాకి చూపిస్తున్న ఆదరణకు రోజురోజుకు అక్కడ థియేటర్లు పెంచుకుంటూ పోతున్నారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం హనుమాన్‌కు అక్కడ మరింత ప్లస్ అయ్యింది. మరో వారం రోజుల పాటూ హనుమాన్ హంగామా ఇదే రేంజ్ లో కొనసాగే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంటున్నారు. తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం అద్భుతంగా ఉందని, విజువల్స్ అయితే నెక్స్ట్ లెవల్ లో ఉన్నాయని అంటున్నారు ప్రేక్షకులు. ఇదిలా ఉంటే ఈ సంక్రాంతికి మొత్తం నాలుగు సినిమాలు రిలీజ్ అయితే అందులో హనుమాన్ టాలీవుడ్ ఆల్ టైం సంక్రాంతి రికార్డ్ గ్రాసర్ గా దూసుకుపోతోంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి సీజన్ లో రిలీజ్ అయిన సినిమాలు అన్నింటిలో ఇప్పటివరకు అల్లు అర్జున్ అలవైకుంఠపురంలో వరల్డ్ వైడ్ గా 260 కోట్లకు పైగా గ్రాస్ అందుకొని సంక్రాంతి సీజన్ లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా సరికొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. ఇప్పుడు ఈ రికార్డును బ్రేక్ చేసి ఇతర భాషల సాయంతో సంక్రాంతికి హైయెస్ట్ గ్రాఫర్ గా నిలిచే దిశగా 'హనుమాన్' మూవీ పరుగులు పెడుతోంది. హనుమాన్ అన్ని లాంగ్వేజెస్ లో కలిపి ఫస్ట్ వీకెండ్ లో 140 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఇక సెకండ్ వీక్ లోనూ భారీ కలెక్షన్స్ వస్తుండడంతో కచ్చితంగా ఈ సినిమా ఫుల్ రన్ లో సుమారు 275 కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

# శ్రీలీల.. ఇలా చేస్తే బెటర్?



'పెళ్లి సందD' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్ చేసిన శ్రీలీల మొదటి సినిమాతోనే అందం అభినయంతో పాటు అదిరిపోయే డాన్సులతో కుర్రకారును ఆకట్టుకుంది. ఆ తర్వాత రవితేజ సరసన 'ధమాకా' సినిమాతో లేటెస్ట్ సెన్సేషన్ గా మారింది. ధమాకా బ్లాక్ బస్టర్ అవడంతో ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. యంగ్ హీరోలతో పాటు స్టార్ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది శ్రీలీల. అలా గత ఏడాది ఏకంగా అరడజనుకి పైగా సినిమాలు చేసింది. కానీ వాటిలో ఎక్కువ శాతం అపజయాలు అందుకోవడం, ఆమె నటించిన సినిమాల్లో అన్ని ఒకే తరహా పాత్రలు చేయడం, ఆడియన్స్ కి విసుగు తెప్పించింది. దానికి తోడు ఏ ఈవెంట్ లో చూసిన ఆమేనే కనిపించడంతో సినీ జనాలకు బోర్ కొట్టేసింది. కానీ ఏ మాటకు ఆ మాట కమర్షియల్ సినిమాలకు శ్రీ లీల పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటివరకు శ్రీ లీల స్క్రిప్ట్ సెలక్షన్ లో తప్పు చేస్తుందని ఆమెను కొంతమంది విమర్శించారు. అందులో వాస్తవం ఉంది. ఎందుకంటే రీసెంట్ టైమ్స్ లో శ్రీలీలా నటించిన సినిమాల్లో ఆమెకి స్ట్రాంగ్ క్యారెక్టరైజేషన్ లేదు. కానీ కమర్షియల్ సినిమాలకు ఎప్పటికీ ప్లస్ గా మారే మాస్ సాంగ్స్, డాన్సులు చేయడంలో ఆమెను చూసి హీరోలు కూడా స్వయంగా ఇంట్రెస్ట్ చూపించడంతో ఆమె ప్రజెన్స్ మాస్ సినిమాలకు పెద్ద ప్లస్ పాయింట్ గా మారింది. అలా చూసుకుంటే ధమాకా సినిమా విజయానికి పాటలు, డాన్సులు ప్రధాన కారణం. ఆ తర్వాత 'స్కంద' లో కూడా మాస్ సాంగ్స్ ఆడియన్స్ ని బాగానే ఆకట్టుకున్నాయి. ఆదికేశవ, ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ వంటి సినిమాల్లో మాస్ డాన్స్ నెంబర్స్ ఉన్నప్పటికీ అవి పెద్దగా ప్రభావం చూపలేదు. ఎందుకంటే సినిమా కంటెంట్ రొటీన్ అయిపోవడంతో పాటలు కూడా కాపాడలేకపోయాయి. ఇక ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో కుర్చీ మడతపెట్టి మాస్ నంబర్ పెద్ద సెన్సేషన్ అయిందో తెలిసిందే. ఈ పాటలో మహేష్ బాబు, శ్రీలీలా డాన్సులు ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించాయి. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా భారీ కలెక్షన్స్ అందుకుంది. డాన్స్ మాత్రమే కాదు భగవంత్ కేసరి సినిమాలో శ్రీలీల తన బెస్ట్ పెర్ఫార్మన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. కాబట్టి ఇక్కడ శ్రీ లీల చేయాల్సింది ఏంటంటే, ఇకనుంచి అయినా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ ఉన్న స్క్రిప్ట్ ఎంచుకోవాలి. మంచి స్క్రిప్ట్ ఉండి అందులో శ్రీలీల మాస్ డాన్సులు ఉంటే మినిమం ఆ సినిమా కమర్షియల్ గా సక్సెస్ అవుతుందనే మాట వినిపిస్తోంది.

# థై స్లిట్ ఫ్రాక్ లో అషు కొంటె ఫోజులు ఆషు రెడ్డి



ఆషు రెడ్డి - బుల్లితెర ప్రేక్షకులకు సోషల్ మీడియా వినియోగదారులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఆషూ.. తన గ్లామరస్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే ఉంటుంది. ఇంతకుముందు టిక్‌టాక్ వీడియోలతో జూనియర్ సమంతగా పేరు తెచ్చుకుంది. అదే క్రేజ్‌తో బిగ్ బాస్ 3 ఆఫర్‌ను పొందింది. ఇటీవలి కాలంలో, ఆమె హాట్ ఫోటోల కోసం పోస్ట్ చేస్తూ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆషూ 'ఏ మాస్టర్‌పీస్'లో యువ హీరో అరవింద్ కృష్ణ సరసన కథానాయికగా నటించింది. ఆధ్య పాత్రలో అషు రెడ్డి నటించింది. దీనికి సుకు పూర్వజ్ దర్శకుడు. నితిన్ హీరోగా నటించిన 'ఛల్ మోహన్ రంగ'తో అషు రెడ్డి నటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆమె బిగ్ బాస్ - సీజన్ 3 లో కంటెస్టెంట్‌లలో ఒకరిగా పాల్గొంది. ఇటీవలి కాలంలో రామ్ గోపాల్ వర్మతో ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ ద్వారా మరింత పాపులర్ అయ్యింది. వీటన్నిటినీ మించి అషు రెడ్డి సోషల్ మీడియా ఫోటోషూట్లకు అసాధారణ ఫాలోయింగ్ ఏర్పడింది. ఇప్పుడు అషు స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని ఊపేస్తోంది. పసుపు రంగు థై స్లిట్ ఫ్రాక్ లో అషు కొంటె ఫోజులు ఇప్పటికే కుర్రకారు గుండెల్లోకి దూసుకెళ్లాయి. ఈ లుక్ లో అషు ఎంతో వేడిగా ఉందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. అషు థై స్లిట్ ఎలివేషన్.. గ్లామర్ ట్రీట్ లో తగ్గేదేలే అంటూ చెలరేగపోవడంపైనా ఆసక్తికర చర్చ సాగింది. ఏం చేసినా అది కచ్చితంగా సరైన అవకాశాల్ని సృష్టించుకునేందుకే. అషు కాంపిటీషన్ ని ఎదుర్కొనేందుకు ఇలా స్పెషల్ ఫోటోషూట్లతో దూసుకొస్తోంది. తాజా ఫోటోషూట్ కి నిండైన చందమామలా జీవించాలంటూ క్యాప్షన్ ఇచ్చింది ఈ బ్యూటీ.



# గురూజీ.. నెక్స్ట్ ఏంటి?

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన లేటెస్ట్ మూవీ గుంటూరు కారం సంక్రాంతి కానుకగా విడుదలై నెగిటివ్ టాక్ ని మూటకట్టుకుంది. మహేష్, త్రివిక్రమ్ దాదాపు 11 ఏళ్ల తర్వాత చేస్తున్న సినిమా కావడంతో రిలీజ్ కి ముందు ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా రిలీజ్ తర్వాత అభిమానులతో పాటు మిగతా ఆడియన్స్ ని డిసప్పాయింట్ చేసింది. సినిమా చూసిన తర్వాత డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ పై, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పై మహేష్ అభిమానులు విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా సినిమా చూసిన చాలామంది త్రివిక్రమ్ ఇలాంటి సినిమా తీయడం ఏంటని తీవ్ర విమర్శలు చేశారు. దీంతో 'గుంటూరు కారం' మూవీపై దారుణంగా ట్రోల్ జరిగింది. కేవలం మహేష్ బాబు వల్లే ఈ మూవీ ఆడుతుందని, దీనికన్నా పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి మూవీ బెటర్ అంటూ అభిమానులే బాహాటంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే రీసెంట్‌గా దిల్ రాజు తన ఇంట్లో గుంటూరు కారం సక్సెస్ మీట్ ఏర్పాటు చేశాడు. ఈ ఈవెంట్ కి మహేశ్ నమ్రత తో పాటూ గుంటూరు కారం టీం, పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. కానీ త్రివిక్రమ్ మాత్రం రాలేదు. దీంతో గురూజీ ఎందుకు రాలేదు అన్న చర్చ మొదలైంది. మాములుగా డైరెక్టర్ అంటేనే కెప్టెన్ ఆఫ్ ది షిప్. అలాంటి సినిమా సక్సెస్ మీట్‌కు ఆయనే రాకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇక రిలీజ్ తర్వాత నిర్వహించిన ఇంటర్వ్యూలలోనూ త్రివిక్రమ్ కనిపించకపోవడం సరికొత్త చర్చకు దారి తీసింది. చివరికి మహేష్ బాబు ఇచ్చిన పార్టీకి కూడా వెళ్లకపోవడం ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. దీంతో త్రివిక్రమ్ కి సంబంధించి రకరకాల వార్తలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి.



# పెళ్లి తర్వాత రకుల్ తగ్గేదేలే!

రకుల్ ప్రీత్ సింగ్– జాకీ భగ్నానీ వివాహంతో ఒకటి కాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 22న ఈ ప్రేమ జంట వివాహ బంధంతో ఒకటి కాబోతుంది. గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ కి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ రకంగా 2024 ఏడాది ఆరంభంలో పెళ్లి బంధంతో ఒకటి కాబోతున్న తొలి జోడీగా రకుల్–జాకీ నిలిచారు. ప్రేమ బంధాన్ని పెళ్లి వరకూ తీసుకెళ్తారా? డేటింగ్ తోనే సరిపెడతారా? అని ఎన్నో సందేహాలు తెరపైకి వచ్చిన అన్నింటికి పెళ్లి తో ఫుల్ స్టాప్ పెట్టేయడం అభిమానుల్ని ఆనందాన్ని ఇస్తుంది. రకుల్ కి మునుపెన్నడు ఎలాంటి ఎఫైర్లు లేవు. కనీసం గాసిపు కూడా తెరపైకి రాలేదు. జీవితంలో ఒకరినే ప్రేమించింది..అతన్నే ఇప్పుడు పెళ్లి చేసుకోవడం పట్ల అభిమానులు అంతా ఆమెని హర్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో రకుల్ పెళ్లి తర్వాత సినిమాలు చేస్తుందా? లేదా? అన్నది కొందరిలో సందేహంగా మారింది. వృత్తిని..వ్యక్తిగత జీవితాన్ని వేరు చేసి చూస్తుందా? రెండింటినీ బ్యాలెన్స్ చేస్తుందా? అందుకు నిర్మాతగా జాకీ ఒప్పుకుంటాడా? అన్న సందేహాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా వాటన్నింటిపై రకుల్ క్లారిటీ ఇచ్చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఈ సందేహాలన్నింటిని రకుల్ ముందు కు తీసుకెళ్లేసరికి ఆమె కుండ బద్దలు కొట్టినట్లు సమాధానం ఇచ్చేసింది. పెళ్లి తర్వాత కూడా నేను సినిమా ల్లో కొనసాగాలనుకుంటున్నాను. అందరి అంగీకారంతోనే ముందుకు వెళ్తాను. వివాహం తర్వాత వృత్తిలో కొనసాగడం అన్నది కొత్త అనుభూతినిస్తుందని నేను భావిస్తున్నాను. ఎవరి వృత్తుల్లో వారు యధా విధిగా కొనసాగడంలో తప్పేముంది. ప్రేక్షకుల్ని అలరించాలని తెరమీదకు వస్తున్నాం. అందుకు పెళ్లి అడ్డంకి కాదు' అని చెప్పుకొచ్చింది. దీంతో రకుల్ వివాహం తర్వాత యాధావిధిగా వృత్తిలో కొనసాగుతుందని తెలుస్తుంది. భాగస్వామి జాకీ భగ్నానీతో ఈ విషయంలో మంచి అండర్ స్టాండింగ్ ఉన్నట్లు కనిపిస్తోంది.

## పూల మొక్కలతో హరిత ప్రాంగణంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి

కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల పూల మొక్కలతో పాటు, ఆకర్షణీయమైన మొక్కలను ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణంలో మొక్కను



నాటి నీళ్లు పోశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ పదివేల మొక్కలను నాటి హరిత ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణ మొత్తం పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉట్టిపడే విధంగా వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని నాటిన మొక్కల సంరక్షణకు ఉద్యాన శాఖ అధికారులు,సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఎప్పుడు పచ్చదనంతో కళకళలాడే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి.గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోండి

### -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని



అన్నారు.ఇందుకోసం ఆధార్ కార్డు జిరాక్స్, డిగ్రీ జిరాక్స్, ఒక పాస్ ఫోటో ను ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడవు ఉన్నందున 2021అక్టోబర్ 31 తేదీ లోపు డిగ్రీ పూర్తి అయినటువంటి పట్టభద్రులంతా కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చని అన్నారు. ఎవరికైనా అసౌకర్యం ఉండి ఓటు హక్కు నమోదు కోసం ఇబ్బంది పడినట్లయితే బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో ఫామ్ 18 ఉంటుంది కాబట్టి అందులో వారి వివరాలను రాసి ఇచ్చినట్లయితే ఓటు హక్కు కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తామని తెలిపారు.కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఫాన్స్ తీసుకొని నింపవచ్చని తెలిపారు.పట్టభద్రులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్,కార్పొరేటర్ ఎలకంటి రాములు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులి రజనీకాంత్,నయీ మోద్దీన్ జానకి రాములు,సదాంత్, సదానందం, శ్రీధర్, శ్రీకాంత్, పరశురాములు, వేణు, భీమ్ రాజ్, వెంకన్న, రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డి జనవరి 19 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో శుక్రవారం కురుమ యువ చైతన్య సమితి కామారెడ్డి జిల్లా సంఘం



ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ కోడూరి దావిద్ ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కుల సంఘాల పాత్ర కీలకమని అన్నారు. కుల సంఘాలు ఒకతాటిపైకి వచ్చి సమస్యలపై పోరాడినప్పుడే ఆయా కులాల్లో ఐక్యమత్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్తమాల గ్రామ కురుమ యువ చైతన్య సమితి సంఘం అధ్యక్షులు పట్వారి లింగయ్య, నాయకులు కోడూరి కేశయ్య, కట్టకింది చంద్రయ్య, కట్టకింది నాగయ్య, కట్టకింది కిష్టయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యు ఇ ఇ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ పై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలి

గజ్వేల్:19 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ లైన్ ఇన్స్పెక్టర్ పై విద్యుత్ కన్స్యూమర్ చేసిన దాడిని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ కమిటి తీవ్రంగా ఖండించింది. డివిజన్



ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి సధాకర్ మాట్లాడుతూ ఇలాంటి దాడులను అరికట్టాల్సిందిగా యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ కమిటీగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నాం నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూన్నం. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పరశురాములు డివిజన్ కోశాధికారి యాదగిరి నాయకులు రవికుమార్, భూపతి రాజు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యాదగిరి గౌడ్ క్రిష్ణమూర్తి బండ్ల శ్రీనివాస్ , కిషన్ రాజేందర్ రెడ్డి,చంద్రం తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హన్మకొండ జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి

ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకై పనిచేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నెల 15వ తేదిన నుండి వచ్చే నెల ఫిబ్రవరి 14వ తారీఖు నిర్వహింబడే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయబడిరది. రాష్ట్ర రోడ్డు రవాణా విభాగం, పోలీసు అధికారులు, స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్, బులియన్ మర్కెట్, ఇతర వ్యాపార సముదాలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గోన్న ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా గంటకు యాబ్కెకి పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే ఇందులో 19మంది మరణిస్తున్నారని. రోజు రోజుకి వాహనాల సంఖ్య ఘననీయంగా పెరుగడంతో అదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. ఈ ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రమవుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజలు సైతం భాగస్వాములు కావాలని. ఇందుకోసం ముందున్నా ప్రణాళిక రూపోందించుకోవాల్సిన అవసరం వుందని, ఇందుకోసం హై స్పీడ్ వాహనాల వినియోగంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదాలపై అవగాన కల్పించాలని, అలాగే అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రిమించడం లాంటి చర్యలకు వాహనదారులు పాల్పడకుండా కళాశాల విధ్యార్థులతో పాటు, ప్రజలకు అవగాహన తరగతులను నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై జాతీయ, స్టేట్ ప్రధాన రోడ్డు మార్గాలను కలిపే రోడ్లకు అనుసంధానమైన గ్రామాల్లో రోడ్డ సేఫ్టీ కమీటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాలను శాతాన్ని తగ్గించగలమని. ప్యాసింజర్ వాహనాలదారుల్లో మార్పు వచ్చే సంబంధిత అధికారులు తగు చర్యలుతీసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్ సెఫ్టీ విభాగానికి చెందిన ఇన్స్‌స్పెక్టర్ రవి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులు పలుసూచనలు చేసారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై రవాణా శాఖ రూపోందించిన వాల్‌పోస్టర్లు కరప్రతాలను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ అఫీసర్ పురుషోత్తం, ఆర్టీఓ రంగరావు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, యం.వి.ఐలు రమేష్ రాథోడ్,రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, బిలియన్ మార్కెట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌తో ఇతర వ్యాపారస్తులు పాల్గోన్నారు.

## బాల వికాస పతకాలు ఆలోచనలు రేకిత్తిస్తాయి

### స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శం బాలవికాస...




హన్మకొండ జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి

బాల వికాస వినూత్న ఒరవడితో నిర్మితమైన పథకాలు ప్రభుత్వాలకు పలు శిక్షణ కార్యక్రమాల ద్వారా సమర్థ నాయకులుగా తీర్చిదిద్దిన బాల వికాస మూఢ నమ్మకాలను ప్రారదోలడంలో ముందున్న బాల వికాస ఆదర్శనమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు...ఫాతిమానగర్ లోని పిడిటిసి ట్రైనింగ్ సెంటర్లో సమర్థ సుస్థిరాభివృద్ధి అనే అంశం పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వినూత్న కార్యక్రమం చేపట్టిన అది బాలవికాస నుండే ప్రారంభమవుతుందని అన్నారు.

మహిళా పథకమైన, చెరువు పూడికతీత పనైనా, అనాధ పిల్లలు, వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి మరెన్నో ఉన్నాయని అన్నారు. బాలవికాస వినూత్న ఒరవడితో, ప్రజల భాగస్వామ్యంతో, పరిస్థితులకు అనుగుణంగా, స్థానిక వనరులను వినియోగించుకొని పథకాలను రూపొందించి ఎన్నో సమస్యలను పరిష్కరిస్తు అంతమందికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. వివిధ శిక్షణాల ద్వారా సామాన్య ప్రజలను ఉత్తేజపరిచి గొప్ప నాయకులుగా తయారు చేసే సంస్థ బాల వికాస అన్నారు.వితంతు విముక్తి ఉద్యమం ద్వారా మూఢ నమ్మకాలను ప్రారదోలడంలో బాల వికాస చేస్తున్న కృషి అభినందనీయం. భవిష్యత్తులో వినూత్నమైన ఆలోచనలతో మరిన్ని పథకాలకు రూపకల్పన చేయాలని ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహాకారాలు అందిస్తానని తెలిపారు. 47 సంవత్సారాల నుండి ఇలాంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ వ్యవస్థాపకురాలు బాల థెరిస్సా సేవలు అభనందనీయములని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్ ఎం.పి ఆనంద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కేమికాల్ టెక్నాలజీ చీఫ్ ఇంజినీర్ డాక్టర్ శ్రీధర్, రాష్ట్ర పునరుద్ధరణ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్ మేనేజర్ మహేందర్ రెడ్డి, బాల వికాస సంస్థ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, బలవికాస ఫెడరేషన్ డైరెక్టర్ కేడం లింగమూర్తి సోపార్ కెనడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభ, బాల వికాస అధ్యక్షులు నోముల ఇంద్రా రెడ్డి, ఉపాధ్యక్షులు బాసని మర్రెడ్డి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలం నుండి అయోధ్యకు వెళ్తున్న రథయాత్రకు స్వాగతం పలికిన రామకోటి సంస్థ.

### నంబూరి బ్రదర్ రామభక్తి ఆమోఘం: రామకోటి రామరాజు



గజ్వేల్:19 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠలో భాగంగా భద్రాచలం దేవస్థానం ముత్యాల తలంబ్రాలను అయోధ్య రామునికి చేరవేసే రథయాత్ర శుక్రవారం నాడు గజ్వేల్ లోని శేషసాయి మోక్ష మందిరానికి వచ్చిన సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ రథానికి స్వాగతం పలికింది. రథయాత్రకు శ్రీకారం చుట్టిన నంబూరి శ్రీనివాస్, నంబూరి రామలింగేశ్వర రావు అన్న దమ్ములను సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందు సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేయడం సంతోషకరమన్నారు. భద్రాచల రాముని ముత్యల తలంబ్రాలు అయోధ్యకు అందజేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం రామభక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో శేషసాయి మందిరం అధ్యక్షులు యెల్లు రాంరెడ్డి, ఉప్పల మెట్టయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్‌కి శుభాకాంక్షలు తెలిపిన అడ్డగూడూరు నేతలు

అడ్డగూడూర్ :జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి )యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన శ్రీ పాశం భాస్కర్ గారికి అడ్డగూడూరు మండల బీజేపీ అధ్యక్షులు కడియం సోమన్న తుంగతుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న... BJYM అడ్డగూడూరు మండల అధ్యక్షులు గోలి సుమన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నల్గొండలో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొని పాశం భాస్కర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అడ్డగూడూరు మండలంలో బీజేపీ పార్టీ ని బలోపేతం చేయాలని.. అందుకు పూర్తి సహాయ సహకారాలు జిల్లా పార్టీ నుంచి అందిస్తామని పాశం భాస్కర్ హామీ ఇచ్చారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శించుకున్న టిపిసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత



యాదాద్రి భువనగిరి జనవరి 19 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం ( కైలాస పురం) లోని శ్రీ వాసవి రేణుకా, బసవ లింగేశ్వర దేవాలయాలను ఆర్యవైశ్య నాయకురాలు టిపిసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాల్వ సుజాత మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆర్యవైశ్యుడిగా ఉండడం చాలా ఆనందదాయకమని సాధారణంగా వైశ్యులకు భక్తి సేవా భావాలు చాలా ఎక్కువగా ఉంటాయని కానీ పూజా కైంకర్యాలు నిర్వహించేవారు అతి కొద్ది మాత్రమే ఉంటారని వారిలో అంజయ్య స్వామి ఒకరుగా ఉండడం వైశ్య జాతి గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. రహదారి కూడా సరిగా లేని కారడవిలో ఉన్న ఈ దేవాలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి తమ తమ కోరికలు చెప్పుకొని వెళ్లడం అమ్మవారి శక్తికి నిదర్శనం అన్నారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించిన పిదప తమ తమ కోరికలు నెరవేరుతాయి అని ప్రస్తుత ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య కూడా గతంలో అమ్మవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకున్నారని తెలిసి దేవాలయాన్ని సందర్శించానని అమ్మవారి కృపా కటాక్షాల వల్ల నా కోరిక కూడా నెరవేరుతుందని కోరిక నెరవేరిన వెంటనే మళ్లీ దేవాలయాన్ని సందర్శించి శ్రీ రేణుక ఎల్లమ్మ వాసవి అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్ ఎస్వీఆర్




ఎల్లారెడ్డి జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో శుక్రవారం యువతకు గత తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్ లు యువతకు టీ షర్టు, క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్, నెట్, తదితర క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం వారు వాలీబాల్ ఆడారు కాసేపు. సర్పంచ్ ఎస్వీఆర్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. యువత చదువు తో పాటు క్రీడల పరంగా, సామాజిక పరంగా సేవా దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజు, పలువురు యువకులు పాల్గొన్నారు



# కబ్జాలపై నిర్లక్ష్యం వద్దు

## కోర్ట్ పత్రాలంటూ కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోండి : ఉమామహేష్



**కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం, సూరారం, జగద్గిరిగుట్ట ప్రాంతంలో కొద్దిమంది కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు గతంలో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపించి ఎకరాల కొద్దీ కబ్జాచేసి అది సరిపోనట్లు మరొకసారి కోర్టు తీర్పు, డాక్యూమెంట్లు పేరుతో కబ్జాచేస్తున్నారని ఏవరిని వదలకుండా కఠినంగా శిక్షించి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజక కార్యదర్శి ఉమామహేష్ అధికారులను కోరారు. సర్వే నెంబర్12,దేవేందర్ నగర్ డబల్ బెడ్రూం, 329,326,342 ల్లో కొత్తగా ఇండ్లు కట్టి కోర్టు ఆర్డర్ అంటూ కబ్జాచేస్తున్నారని వెంటనే కుల్చీ వెయ్యలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఐ రేణుకకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వహించడం నేడు కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు బహిరంగంగా రెచ్చిపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకొని భూమిని కాపాడాలని కోరారు. గత నెల గుర్తించబడిన మొత్తం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పి తూతుమంత్రంగా కూల్చివేయడం వల్ల మళ్ళీ కబ్జాదారులు కట్టడాల దగ్గర చదును చేసుకుంటూ కొద్దీ రోజుల్లో మళ్ళీ నిర్మాణాలు చేస్తామని డబ్బులు ఇచ్చి మోసపోయిన వారిని ఇంకా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. అక్కడక్కడా నిర్మాణాలకు సిద్ధం అవుతున్నారని కఠినమైన చర్యలు తీసుకోకుండా పైపై చర్యలు తీసుకుంటే లాభం లేదన్నారు. రెవెన్యూ అధికారులపై అనుమానం కలుగుతుందని, ఆ అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. బంధం చెరువు, కొత్త చెరువులో నిర్మాణాలు జరుగుతున్నాయని పత్రికలలో వచ్చినా, ప్రత్యక్షంగా మీకు చెప్పిన కూడా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, మండల కోశాధికారి సదానందం, ఇమామ్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# విలేకరులు నిజాలు నిర్భయంగా రాయాలి

**- పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి**

**-'ప్రజాకలం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరణ' లో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు**



ప్రజాకలం దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిఎస్పి శ్రీనివాసులు.

ఎల్లారెడ్డి జనవరి 19 ప్రజా కలం ప్రతినిధి : విలేకరులు సమాజంలో జరిగే నిజాలను నిర్భయంగా రాయాలని అప్పుడే నిజమైన జర్నలిజం ఫరిడవిల్లుతుందని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన ప్రజాకలం దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విలేకరులు నిస్వార్ధంగా ప్రజా సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తెస్తూ సమాజ సేవ చేసే గొప్ప వ్యక్తులని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం అనేది ఫోర్త్ ఎస్టేట్ అని ఆయన తెలిపారు. ప్రజా కలం దినపత్రిక క్యాలెండర్ ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాకలం దినపత్రిక ఎల్లారెడ్డి ఆర్సి రిపోర్టర్ గోనే శ్రీకాంత్, ఓ ఛానల్, ఆయా పత్రికల విలేకరులు యశ్వంత్ రావు, బన్సీలాల్, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.






# పార్టీలకతీతంగా అభివృద్ధి చేయండి: దమ్మని



**కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి):** పార్టీలకతీతంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. GHMC కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నరసింహని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీల అమల్లో అర్హులైన అందరికీ అందేటట్లు అవకాశాన్ని కల్పించాలని కోరారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజుపడేది లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిజె జేమ్స్, రంగయ్య, ఎండి జాకీర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శోభారాణి, వీరేష్, ఈశ్వర్, నాగార్జున, రహీం, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద లెనిన్ నగర్ బాపూజీ హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ 2024ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఇంట క్యాలెండర్ పండుగలు, ఉత్సవాలను, సెలవులు చూపించే కాలమనిగా ఉపయోగపడుతుందన్నారు. క్యాలెండర్ చూసిన తర్వాత భవిష్యత్ కార్యక్రమాలు నెమరు వేసుకుంటారన్నారు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ హజరత్ అలీ, ప్రిన్సిపాల్ సయ్యద్ ముంతాజ్ అలీ, సీనియర్ నాయకులు నర్సింగ్, రావుల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పుడూ రుణ పడి ఉంటా: కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి):** 130- సుభాష్ నగర్ డివిజన్ పరిధి గంపల బస్తీ, రాంరెడ్డి నగర్, డిపి.కాలనీ, ఎస్.ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ సాయి నెస్ట్ అపార్ట్మెంట్స్ నందు కృతజ్ఞత యాత్రలో భాగంగా 8వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటించి ప్రజకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ఈసంధర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ...అభివృద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానన్నారు. ఇంతటి అఖండ విజయంతో నాపై మరింత భాధ్యత పెరిగిందన్నారు. మీరు అందించిన ఈగెలుపుతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ ఛైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# సమాఖ్య గ్రూపుల్లో అవకతవకలు జరిగాయి: మహిళలు



**కుత్బుల్లాపూర్ జనవరి 19 (ప్రజాకలం ప్రతినిధి):** సమాఖ్య గ్రూపుల్లో అవకతవకలు జరిగాయని కుత్బుల్లాపూర్ సర్కిల్ మహిళలు ఆరోపించారు. శుక్రవారం మహిళ గ్రూపుల అవకతవకలపై గాజులరామారం డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం అందజేశారు. మేమంతా వివిధ సమాఖ్య లీడర్లం గత కొన్ని సంవత్సరాలుగా టౌన్ లెవెల్ ఫెడరేషన్ ఏర్పాటు చేసుకొని పొదుపులు, అప్పులు లావాదేవీలు నిర్వహించుకుంటున్నాం ఫెడరేషన్ అధ్యక్షురాలుగా విజయలక్ష్మిని కొనసాగుతూ వస్తున్నారు. ఈమె గత ఎనిమిది సంవత్సరములు అధ్యక్షురాలుగా కొనసాగింది. గత ఆరు నెలల క్రితం మేమంతా నూతనంగా టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు ఎన్నికలు జరపాలని కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఫెడరేషన్ లో ఉన్న లెక్కలు చెప్పాలని అందరం డిమాండ్ చేస్తున్నాము. మాకు ఫెడరేషన్ లో జమ ఉన్న పొదుపు రూపాయల లెక్కలపై అవకతవకలు జరిగినట్లు అనుమానం ఉందన్నారు. గత ఆరు నెలల నుండి అడిగిన సరైన లెక్కలు పాతవారు సమాఖ్య అధ్యక్షురాలు చూపించడం లేదు. మాకు చాలా వరకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ లెవెల్ ఫెడరేషన్లు మొత్తం ఐదుగురు ఆఫీస్ బేరర్లు ఉంటే నలుగురు ఆఫీన్ బేరర్లు తప్పుకుంటున్నట్లు సమావేశంలో చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు సమాఖ్య అధ్యక్షురాలు మాత్రమే సమావేశానికి హాజరవుతున్నారు. ప్రస్తుతం తీసుకునే నిర్ణయాలు తీర్మానాలు అమలు కావని మేమందరం తక్షణమే టౌన్ లెవెల్ ఫెడరేషన్ సమావేశమై నూతనంగా ఎలక్షన్లు జరిపించాలని కోరారు. అలాగే ఇప్పటివరకు చెల్లించినటువంటి సమైక్య లెక్కలు సమైక్య లీడర్లకు పారదర్శకంగా చెప్పాలని మిమ్మల్ని వేడుకుంటున్నాం, మాకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# వేతన బకాయిలు చెల్లించాలని మునిసిపల్ కార్యాలయం వద్ద ఆందోళన

**భూదాన్ పోచంపల్లిలో ఆందోళన చేస్తున్న పురపాలిక పారిశుద్ధ్య సిబ్బంది**



**భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)** పురపాలిక విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని నాయకులు పురపాలిక సంఘం ఎదుట చేపట్టిన ఆందోళన శుక్రవారం కొనసాగింది. పెంచిన 1000 రూపాయల వేతనాన్ని అందించాలన్నారు. జూన్ 2021 నుండి 2022 వరకు సంబంధించిన ఏరియర్స్ ను అందించాలని డిమాండ్ చేశారు. సిబ్బందికి యూనిఫామ్, బ్లౌజులు, సబ్బులు అందించాలని కోరారు. కార్యక్రమంలో బాలస్వామి, బాలయ్య, బాలరాజు, నరేష్, కిష్టయ్య, శంకర్, లింగయ్య, రాజు, రాములు, బాబు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com